నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సోమవారం , 04 మార్చి 2024







- అనతి కాలంలోనే జిల్లా దృష్టి అశ్వాపురం వైపు
- శాంతి సామరస్యంగా సార్వత్రిక ఎన్నికలు సాగించిన సుశిక్షితుడు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణలో పరాక్రమ శైలి
- పార్టీలకతీతంగా నడుచుకునే నర్తన శౌరి సీఐ
- లాఠీలకు పని చెప్పకుండా లా అండ్ ఆర్డర్ సెట్ చేసిన అసాధ్యుడు
- గంజాయి మాదకద్రవ్యాలపై దృష్టి సారించిన సైనికుడు
- మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో జల్లెడ పట్టడంలో ఆయన ధిట్ట
- రోడ్డు ప్రమాద సంఘటనల్లో "108" కంటే తన వాహనమే మిన్నా...
- వందల సంఖ్యలో బైండోవర్ కేసులు ఫ్రెండ్లీ బాస్ ఆయనే సీఐ గద్ద రవీందర్



# ఆరడుగుల బుల్లెట్టు...

## సైన్యం విసిరిన రాకెట్టు....





**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్ :** వీరు ఆరడుగుల బుల్లెట్టు... ఇది సైన్యం విసిరిన రాకెట్టు... అనే సాంగ్ ఓ చిత్రంలోనిదని మనందరికీ తెలిసిందే. కానీ నిజ జీవితంలో ఆ గుణ గణాలు పోలి ఉంటారని నిరూపించారు ఇక్కడి సర్కిల్ ఇన్ స్పెక్టర్ అయిన గద్ద రవీందర్. అనతి కాలంలోనే అంటే తక్కువ వ్యవధిలనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దృష్టి అశ్వాపురం మండలం వైపు మళ్లించారు. ఇలాంటి సుశిక్షితుడైన పోలీస్ ఆఫీసర్ మాకు కూడా ఉంటే బాగుండు అనిపించుకున్నాడు. లాఠీలకు పని చెప్పకుండా కేవలం మోటివేషన్ చేస్తూ.... కౌన్సిలింగ్ ఇప్పిస్తూ లా అండ్ ఆర్డర్ సెట్ చేసిన అసాధ్యుడు ఆయన. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలను ఒంటి చేత్తో శాంతి సామరస్యంగా సాగించిన సుసాధ్యుడాయన. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణలో పరాక్రమ శైలి అతనిది. పార్టీలకతీతంగా నడుచుకునే నర్తన శౌరి సీఐది అని చెప్పుకోవచ్చు. అలాగే జిల్లా నలుమూలల నుంచి గంజాయి మాదకద్రవ్యాలపై దృష్టి సారించి దాన్నీ నివారించడంలో బార్డర్ లో సైనికుడిలా పని చేసి అందరితో ఒప్పించాడు.

మిగతా 2 లో....

# మహా శివరాత్రి

## జాతర ఏర్పాట్లు

-మార్చి 8న మహా శివరాత్రి..

-9న భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణం...



2 లో..



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చారిత్రక, వారసత్వ సంప్రదాయాలను కొనసాగిస్తూ, వీరశైవ జంగమ అనువంశిక భక్తి భావాలకు ప్రతీకగా జరుపుకొనే తేగడ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. మార్చి 8న శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాదాపు నాలుగు శతాబ్దాలుగా విశేష పూజలందుకుంటున్న పురాతన ఉత్సవ చతుర్భుజ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారికి శివరాత్రి రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తేగడ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి మూర్తులను మహా శివరాత్రి రోజున ఉదయం భక్తజన సందోహం నడుమ దక్షిణ గంగగా కీర్తించే గోదావరి నదీ తీరానికి తీసుకొని వెళ్లడం జరుగుతుంది. పావన గోదావరీ జలాల్లో మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి అభిషేకం నిర్వహించబడుతుంది. అనంతరం మేళ తాళాలు, మంగళవాయిద్యాల నడుమ ముమ్మిడివరం, లింగాల, గొమ్ముగూడెం, మేడువాయి గ్రామాల మీదుగా సాయంత్రానికి తేగడ గ్రామానికి భక్త జనం ఊరేగింపుగా వెంట రాగా స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

# సైబర్ కేటుగాళ్ళు



- ఆన్లైన్ మోసాలతో జరభద్రం
- అభూత కల్పనలతో ముంచేస్తున్న ఆన్లైన్ ముఠాలు
- ప్రజల అమాయకత్వమే కేటుగాళ్ళకి ఆసరా
- ఓటిపి, లోన్ యాప్ ల పేరిట భారీ మోసాలు
- లక్కీడ్రా.. బ్యాంక్ కాల్స్ పేరుతో చీటింగ్
- మోసపూరిత సైబర్ గాలానికి చిక్కుతున్న జనాలు
- భారీగా నమోదవుతున్న కేసులు ...
- అప్రమత్తతే ఆయుధమంటున్న పోలీసులు

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**-ప్రజల అమాయకత్వం, ఆశ, అవసరం వెరసి సైబర్ నెరగాళ్ల ఎరకు చిక్కుతున్నారు. అనేక రకాలుగా జనాలను బురిడీ కొట్టిస్తూ మాయగారడీలతో అందినకాడికి దోచేస్తున్నారు తెరచాటు కేటుగాళ్ళు. జాబ్ ఆఫర్స్, లోన్స్, డేటింగ్, లక్కీడ్రా, ఫ్రీ రిచార్జ్, బెట్టింగ్స్, డెబిట్, క్రెడిట్ కార్డ్, కస్టమర్ కేర్ కాల్స్, కెవైసి అప్డేట్ ఇలా ఒకటేమిటి కాదేదీ డిజిటల్ మోసాలకు అనర్హం అన్న చందంగా అనుదినం వారి పంథాను మార్చుకుంటూ సైబర్ నేరాలకు శ్రీకారం చుడుతూ కోట్లు కొట్టేస్తున్నారు నిలువునా ముంచేస్తున్నారు.

2 లో..

# ఆరడుగుల బుల్లెట్టు...



మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో జల్లెడ పట్టడంలో ఆయన ధిట్ట అని పేరు వచ్చిందనడంలో అతిశయోక్తి కాదేమో. తన పరిధిలో ఎక్కడా కూడా రోడ్డు ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్నాయంటే అక్కడ చటుక్కున "గద్ద" లా వాలిపోయి 108 కంటే వేగంగా తన సొంత వాహనంలోనే వైద్య సేవలు అందేలా సేవలు అందించారు గద్ద రవీందర్. అంతే కాకుండా వందల సంఖ్యలో బైండోవర్ కేసులు నమోదు చేసి జిల్లా పోలీసులకు ఆదర్శంగా నిలిచారు. ఇలా ఫ్రెండ్లీ బాస్ అనిపించుకుని అశ్వాపురం ప్రజల మదిలో సీఐ గద్ద రవీందర్ ఉండిపోయారు. ఈయన అశ్వాపురం సర్కిల్ ను విడిచి పెట్టి విధుల్లో భాగంగా స్థాన చలనం కలగడంతో యావత్ ప్రజానీకం తోటి ఉద్యోగులు అందరూ కాస్త నిరాశ నిస్పృహలకు లోనవుంటున్నారని అర్థమవుతోంది. మరిన్ని వివరాల్లోకి వెళితే... అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2012 సంవత్సరం నుండి 2024 సంవత్సరం వరకు పనిచేసిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పదవీ బాధ్యతలు చేపట్టిన ఇప్పటివరకు 9 మంది సీఐలు పనిచేసినప్పటికీ మొట్టమొదటిగా పనిచేసిన సిఐ అనిల్ కుమార్ ఐదు నెలల పది రోజులు పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రెండవ స్థానంలో ఆరు నెలలు మండల ప్రజలకు పోలీస్ సిఐగా అనతి కాలంలో మండలంలో 24 గ్రామపంచాయతీలో గాను ఎక్కువ శాతం ఏజెన్సీ గ్రామాలు కలిగి ఉండడం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన పనిచేసిన కాలంలో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు రావడం విధి నిర్వహణలో భాగంగా మండలంలో అధికార పార్టీ టిఆర్ఎస్ రేగా కాంతారావు వర్సెస్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరి ఇరువురి మధ్య ఒకరిపై ఒకరు డి అంటే డి అనే రీతిలో ఇరువురి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గున మండే వాతావరణం ఉండేది. అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో అశ్వాపురం మండలంలో ప్రముఖ నాయకుడు తుళ్లూరు బ్రహ్మయ్యకు 1988 నుండి సుమారు మూడు దశాబ్దాల పాటు ఎదురులేని నాయకుడిగా ఉంటూ ప్రస్తుత రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉన్న ఆయన వర్గానికి టిఆర్ఎస్ పార్టీకి వచ్చిన వర్గ పోరుకు కొనసాగుతున్న సమయంలో తరుణంలో అసెంబ్లీ ఎన్నికల్లో నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలోనే జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అశ్వాపురం మండలంపై దృష్టి సారించి మండలంలో గతంలో అనేక గ్రామాలు జగ్గారం, అమర్ధ, అశ్వాపురం, రామచంద్రాపురం, మొండికుంట మల్లెలమడుగు, గ్రామాలు సమస్యాత్మకమైన గ్రామాలుగా గుర్తింపు కలిగి ఉండటం గత ఎన్నికల్లో అనేక అవాంఛనీయ సంఘటనలు కలిగి ఉండడం హత్యా రాజకీయాలతో పాటు నేర చరిత్ర కలిగిన ఈ ప్రాంతాల్లో 2023 ఎన్నికల్లో బలమైన సంఘటనలు జరుగుతున్నాయని ఇంటెలిజెంట్ నిఘా వర్గాలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తూ నిరంతరం దృష్టిసారించిన ఈ ప్రాంతంలో సీఐ రవీందర్ చాకచక్యంతో లాండ్ ఆర్డర్ కు ఏ మాత్రం విఘాతం కలగకుండా అన్ని పార్టీ రాజకీయ నాయకులు, ముఖ్య కార్యకర్తలపై వందల సంఖ్య లలో బైండవులు కేసులు నమోదు చేసి ఎన్నికల సమయంలో విధులకు ఆటంకం కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పని చేసినట్లయితే జరిగే పరిణామాలపై అవగాహన కల్పించి ఏ ఒక్క అవాంఛనీయ సంఘటన జరగకుండా సాఫీగా ఎన్నికల నిర్వహించిన ఘనత సిఐ గద్ద రవీందర్ కి తో పాటు ఎస్సై తిరుపతి రావు, సురేష్, సిబ్బంది సహకారంతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి జిల్లా పోలీస్ అధికారులు మంచి గుర్తింపు తెచ్చుకున్న సిఐ రవీందర్ అనతి కాలంలోనే బదిలీపై వెళ్లడం మండలంలోని ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు వారు బాధాకరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మున్ముందు ఉన్నత పదవులు అధిరోహించి తిరిగి ఈ నియోజకవర్గంలోని ఉన్నత పదవిలో తిరిగి పదవి బాధ్యతలు చేపట్టాలని మండల ప్రజలు, తోటి ఉద్యోగులు ఆకాంక్షిస్తున్నారు.

# మహా శివరాత్రి జాతర ఏర్పాట్లు



**-సంభ్రమాశ్చర్యం కలిగించే సుంకు కొలుచుట...**

భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి మూర్తులను ఆలయానికి తీసుకొని వచ్చిన అనంతరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే సుంకు కొలిచే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ప్రత్యేక పద్ధతుల్లో బియ్యం కొలిచి కుండలో ఉంచి, గర్భగుడిలో ఉంచుతారు. తిరిగి అలంకరణ, స్వామివారి దర్శన కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి రెండోసారి సుంకు కొలుస్తారు. మొదటిసారి కొలిచిన బియ్యం కంటే రెండోసారి కొలిచిన బియ్యం ఎక్కువగా వస్తాయి. ఈ సుంకు కొలిచిన బియ్యాన్ని రైతులు తమ గాదెల్లో చల్లుకుంటే, ధాన్యానికి లోటుండదన్నది భక్తుల నమ్మకం. ఇలా బియ్యం పెరగడాన్ని తదుపరి కార్యక్రమ నిర్వహణకు స్వామి వారి అనుమతి లభించినట్లని భావిస్తారు.

**- గగుర్పొడిపించేలా నారసాల సంబురం...**

రెండో సుంకు అనంతరం ఆలయ ప్రధాన నిర్వాహకుడు పావుకోళ్లు(మేకులతో తయారు చేసిన పాదరక్షలు) ధరించి, పదునైన శూల్షలు (నారసాలు) పొడుచుకొని ఆలయ ప్రదక్షణ నిర్వహిస్తారు. అనంతరం వీరశైవ సంప్రదాయం ప్రకారం భక్తులు తమ భక్తిని చాటుకునేందుకు పదునైన నారసాలు పొడుచుకొని ఆలయం చూట్టూ సందడి చేస్తూ, నృత్యాలు చేస్తూ మేళతాళాల మధ్య తమ భక్తిని చాటుకుంటారు. చిన్నారులు మొదలు పెద్దల వరకు స్వామి వారిపై భక్తితో నారసాలు వేసుకొని ఆలయ ప్రదక్షిణ చేసే కార్యక్రమాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు వేల సంఖ్యలో హాజరవుతారు. అమ్మవారిని తమ ఆడబిడ్డగా భావించే గిరిజన జాతి ప్రజలు ఈ శివరాత్రికి ఛత్తీస్గఢ్, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరవ్వడం గమనార్హం.

**-కొండెత్తు ప్రభల మధ్య గ్రామోత్సవం...**

నారసాల సంబురం ముగియగానే స్వామివారు గ్రామోత్సవానికి సిద్ధమై తరలివెళ్తారు. ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలను కాపాడే దైవంగా పేరొందిన వీరభద్రుడు కొండెత్తు ప్రభలు వెంట రాగా, మేళతాళాలు, సంప్రదాయ నృత్యాల నడుమ వేలాది భక్తులు వెంటరాగా, ఊరేగింపులో పాల్గొంటారు. స్వామి వారి దర్శనానికి మండల పరిధిలోని కొత్తపల్లి, కొత్తూరు, శివలింగాపురం, తేగడ గ్రామాలతో పాటు, మొక్కుబడి ప్రభలతో భక్తులు తరలి వస్తారు. తేగడ వీరభద్ర స్వామి కొండంత దేవుడు అనేందుకు నిదర్శనంగా.. కొండెత్తు ప్రభలు తేగడ జాతరకు తరలివస్తాయి.

**-కమనీయం కళ్యాణం..**

మహా శివరాత్రి మరుసటి రోజైన 9న శనివారం ఉదయం నిర్వహించే కళ్యాణంతో శివరాత్రి క్రతువు దాదాపు ముగుస్తుంది. స్వామి వారి కళ్యాణం కనులారా తిలకించడం వలన పెళ్లి కాని వారికి పెళ్లి జరుగుతుందన్న విశ్వాసం ఏడాది ఏడాదికి పెరుగుతోంది.

**-కనులారా దర్శించి తరించండి..**

ఆలయ నిర్వాహకులు యల్లమందల శ్రవణ్ కుమార్ మహా శివరాత్రి పర్వదినాన తేగడలో నిర్వహించే కళ్యాణానికి అందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. మహాశివరాత్రి రోజున స్వామి వారి దర్శనానికి విచ్చేసి, ఆలయం వద్ద నిర్వహించే పూజల్లో పాల్గొని, తేగడ వీరభద్రునికే ప్రత్యేకంగా నిర్వహించే నారసాలు, కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను కనులారా తిలకించి, స్వామి వారి అనుగ్రహాన్ని పొందాలని కోరుతున్నాము. భద్రకాళీ సమేత వీరభద్రుని దర్శనం చేసుకొని, ఆలయ కమిటీ పక్షాన తీర్థ ప్రసాదాలు స్వీకరించి, తరించవల్సిందిగా కోరుతున్నాము.

# సైబర్ కేటుగాళ్ళు



ప్రతిరోజు వేలల్లో ఆన్లైన్ మోసాలకు గురవుతున్న, పోలీసుల వద్దకు చేరేవి కొన్నే, పరువుకోసమో, విధి రాతనో అని సరిపెట్టుకుని సర్దుకుపోయే వాళ్లే ఎక్కువని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**-ఓటిపి లతో మీ ఖాతాలో డబ్బు మాయం...**

ఇంటికి పెద్దదిక్కుగా ఉంటాడనుకున్న భర్త ను విది బలితీసుకుంది. ఉన్న కొడుకుని ఉన్నత చదువులు చదివించాలనుకుందా తల్లి. పైసా పైసా కూడబెట్టి కొంత సొమ్మును బ్యాంక్ లో దాచుకుంది. ఆ సొమ్మే వారి భవిష్యత్ కు ఆదారమనుకుంది. కానీ కస్టమర్ కేర్ పేరిట బ్యాంక్ నుండి కాల్ చేస్తూన్నామని, మీ అకౌంట్ ని ఆప్డేట్ చేయాలనే నెపంతో ఓటిపి అడుగగా అవగాహన లేని ఆ తల్లి ఓటిపి చొప్పడంతో వారి అకౌంట్ లో ఉన్న డబ్బులను కొట్టేశారు సైబర్ కేటుగాళ్ళు. ఇలాంటి కేసుల్లో అన్ని వర్గాల వారు బుక్కవుతున్నారు.

"లోన్ యాప్స్" ఉచ్చులో పడకండి

ప్రతీ యాప్ సురక్షితం కాక పొవొచ్చు

ఆసరా కోసమో, కష్టం వచ్చిందనో లోన్ యాప్స్ జోలికెళితే... కష్టం సంగతి అటుంచి లేని ప్రమాదాల కుంపటి తగిలించున్నట్లేనని, లోన్ యాప్ అప్పు... మీ ప్రాణాలకు ముప్పు అని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నిర్ణయించిన వడ్డీ, అసలు చెల్లిస్తే గమ్మునుండే యాప్స్ కొన్నైతే, మీ కాంటాక్ట్స్, ఫొటోస్, ఫోన్లోని పూర్తి సమచారాన్ని తస్కరించి మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసేవి మరికొన్ని. చివరికి దీని తీవ్రతాస్థాయి ఎంత దారుణంగా పెరిగణిస్తుందంటే మీ కుటుంబసభ్యుల ఫొటోలను న్యూడ్ గా మార్ఫింగ్ చేసి మొదట మీ నెంబర్ కె చేరవేస్థారు. ఆపై మీ కాంటాక్ట్స్ లిస్ట్ లో మీరు ఎక్కువగా వాడే నెంబర్లకు పంపుతామని హెచ్చరిస్తారు. తక్షణమే యూపీఐ ద్వారా కానీ లింక్ ద్వారా కానీ సత్వరమే వారు డిమాండ్ చేసిన డబ్బును చెల్లించాలని ఒత్తిడి తెస్తారు. ఒక్కసారి చెలిస్తే మళ్ళీ మళ్ళీ చెల్లించాలని లేకుంటే మీ ఫోటోలు మీ ఫొన్ లోని కాంటాక్ట్స్ కి పంపుతామని, అసభ్యకర మెసెజ్ లతో మిమ్మల్ని వాట్స్ అప్ ద్వారా, ఫోన్ కాల్స్ ద్వారా వేధిస్తూ తీవ్రమానసిక వేదనకు గురిచేస్తారు. పలు సందర్భాల్లో కొందరు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదు. ఇలా బ్లాక్ మెయిల్ చేసేవారి వద్ద మీరు ఎలాంటి లోన్ పొందకున్నా, వారు పంపిన లింక్ ని ప్రెస్ చెస్తే చాలు మీ డేటా పూర్తిగా వారి చేతుల్లోకి వెళ్ళిపోతుంది. క్రమంగా టార్చర్ స్టార్ట్ చేస్తారు. ఇలాంటి కేసుల్లో మహిళలే అధికం. కొన్ని సందర్భాల్లో వాట్స్ అప్ స్టేటస్, ఫేస్బుక్ లేదా ఇతర సోషల్ మీడియా మద్యమాలలో ఉన్న మీ ఫోటోల తో కూడా ప్రమాదం పొంచివుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చాలా ఫేక్ యాప్ లను తొలగిస్తున్నప్పటి కొత్తపేర్లతో మళ్ళీ వారు తెరమీదకు వొస్తున్నారు. ఇలాంటి ఘటనలు మనతెలుగు రాష్ట్రాల్లోనే అధికమని, దీనికి అప్రమత్తతే శ్రేయస్కరమని అధికారులు సూచిస్తున్నారు.

**-ఉద్యోగాల పేరిట బురిడీ...**

నిరుద్యోగులే వీరి టార్గెట్ ఉద్యోగాన్వేషణ లో భాగంగా పలు సందర్భాల్లో పలు ఉద్యోగ వెబ్సైట్ల లో నిరుద్యోగులు వారి బయోడేటాను నమోదు చేస్తుంటారు. పలు సందర్భాల్లో ఇలా సమర్పించిన డేటాను ఆసరా చేసుకొని సైబర్ నేరగాల్లు ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల వద్ద లక్షల్లో దండుకుంటున్నారు.

**-డేటింగ్ పేరిట నగ్న వీడియోలు....**

-అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్ట్ లతో భద్రం

ఆకర్షనీయమైన మహిళల, యువకుల ప్రొఫైల్ పిక్ తో ఫేస్బుక్ లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపుతారు. మీరు అంగీకరిస్తే మీతో తియ్యగా మాటలు కలిపి పరిచయం చేసుకుని మీ పర్సనల్ విషయాలు కుపిలాగి డేటింగ్ పేరిట మీకు న్యూడ్ కాల్స్ చెస్తారు. మీమ్మల్ని రెచ్చగొట్టి ఆ రోచ్చులోకి దింపి ఆ వీడియోలతో మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసి లక్షల్లో ముట్టచోప్పే వరకు మీకు ముచ్చెమటలు పట్టిస్తారు. ఇలాంటి కేసులు అధికంగా నమోదవుతున్నట్లు సమాచారం.

**-ఆన్లైన్ మోసాలతో అప్రమత్తం...**

ఆన్లైన్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. వ్యక్తిగత గోప్యత చాలముక్యం. ఏ బ్యాంక్ కూడా ఓటిపి చొప్పమని అడగదు. అలా చొప్పల్సినపుడు అజాగ్రత్తగా వ్యవహరించకూడదు. మీరు సమాచారం చేరవేస్తున్న వ్యక్తి మీకు తెలుసాలేదా అని నిర్దారించుకోవాల్సి ఉంటుంది. యూపీఐ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరిపేటప్పుడు అప్రమత్తత అవసరం. మీ పర్సనల్ సమాచారం సేకరించి మిమ్ముల్ని ఇబ్బంది పెట్టడం నేరం. అలాంటి సందర్భాల్లో మానసిక దైర్యం చాలా ముఖ్యం.

**-సైబర్ మోసమా....**

సైబర్ నేరం జరిగినట్లైతే. వెంటనే 1930కు కాల్ చేయండి. ఈ కాల్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ప్రతినిత్యం రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సైబర్నేరాలు జరుగుతున్నాయి. బాధితులు సైబర్క్రైమ్ కాల్సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి సమాచారం ఇస్తే సత్వరమే సహాయం పొందేందుకు పోలీస్ వారు సహకారం అందిస్తారు. అనంతరం మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించండి. ఫోన్ లోనే మన సమాచారం నిక్షిప్తమై ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి.

# పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజం నిర్మిద్దాం



**కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్న్యూస్) – మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు న్యూ గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో చిన్నపిల్లలకు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో ఆదివారం పోలియో చుక్కలు వేయడం జరిగినది. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయడం వలన పోలియో రహిత సమాజాన్ని మనం నిర్మించుకోవచ్చు అని ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు,ఆశ వర్కర్లు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, వార్డు పెద్దలు, తదితరులు,పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**–కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టుచున్నందున, రెవిన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో నిమగ్నమవుటచే నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయంలో చేపట్టనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించగలరని సూచించారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**–పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పదో వార్డులోని వివిధ సెంటర్లలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని 10వ వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ రెండు చుక్కలు వేసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి 5 సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేపిచ్చి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సెంటర్లకు రాలేను వారికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఈనెల 5తారీకు వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఇంటికి వచ్చిన సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు కవిత, తార, అంగన్వాడీ టీచర్స్ సరోజ, నీలవేణి, షహనాజ్ బేగం, ఆశా వర్కర్లు భవాని, రాజమణి, అంగన్వాడి ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయిద్దాం



**–కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులోని ప్రభుత్వ కూలిలైన్ హై స్కూల్లో ఆదివారం జీరో నుండి ఐదు సంవత్సరాలు లోపు చిన్నారుల కు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని పలువురు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం రుక్మాంగదర్ మాట్లాడుతూ చిన్నారులను పోలియో బారి నుండి రక్షించి వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసేందుకు ప్రాణాలు రాష్ట్ర ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు సుజాత, మేకల సుజాత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ముద్రగడ జన్మదిన వేడుకలు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడవంశీ జన్మదిన వేడుకలను తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన అభిమానులు ఒకరికొకరు తినిపించుకున్నారు. ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ లోరోగులకు పాలు, పండ్లు పంచారు. పాత బస్టాండ్ సెంటర్ లో భారీగా చేరుకున్న యువత బాణా సంచాలు కాలుస్తూ ముద్రగడ వంశీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు వారి వార్డుల్లో కేక్ కట్ చేసి పంపిణీ చేసి ముద్రగడ వంశీ పై తమ అభిమానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ, , శ్రీవెద్,నవీన్, నాగరాజు, కొండల్, రాకేష్,ప్రణయ్, వినీత్,చింటూ, లిఖిల్, సన్నీ, సోను,రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ తన పై అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# పల్స్ పోలియో విజయవంతం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**



మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని వైద్యాధికారి ప్రియంక అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిహెచ్సి పరిధిలో 3147 మంది పిల్లల గాను 3091 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని, 98.2 శాతం నమోదయిందన్నారు. మిగిలిన పిల్లలకు సోమవారం, మంగళవారం సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసి 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారన్నారు.

# కళారంగాన్ని ఆదరించిన డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

కొత్తగూడెంబీ జిల్లా సమాచార , పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్ బదిలీ అయిన సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారధులు, కవులు కళాకారులు ఏర్పాటు చేసిన డి పి ఆర్ ఓ కి ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో గజల్ కవి రాజేష్ పాల్గొని గజల్లు వినిపించారు. ఆ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ డిపీఆర్వో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి, ఉత్తమ అధికారిగా జిల్లాకు ఎంతో సేవ చేశారని, కవులకు కళాకారులకు వెన్నుదన్నుగా వుంటు వారిని ప్రోత్సహించే వారని, ఎప్పుడూ అధికార దర్పాన్ని ప్రదర్శించేవారు కాదన్నారు. అందరితో ఆత్మీయంగా వుండే వారని, అలాంటి వ్యక్తి బదిలీపై జిల్లాను వీడడం కొంత బాధగా వుందని అన్నారు. అనంతరం రాజేష్ పాడిన గజల్లు సభికులను అలరించాయి. రాజేష్ తాను చిత్రించిన చిత్రాన్ని శ్రీనివాస్ కి బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కవులు కళకారులు పాల్గొని ప్రసంగించారు.

# బలోపేతం దిశగా బీఎస్పీ పార్టీ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– దేశంలో బలోపేతం దిశగా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) పయనిస్తుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సారధ్యంలో సంబండ వర్గాల ప్రజలు ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక స్థానాలు గెలిపించి మాయావతిని ప్రధానమంత్రిని చేయాలని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మెర రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎనగంటి సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకుల అసమర్థత వల్ల భారత రాజ్యాంగం చాలా ప్రమాదంలో ఉందని సంబండ వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు మేల్కొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు బిఎస్పీ పార్టీ గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు మల్లేష్ ,కుమార్, అనిల్, రమేష్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డిని గులాబీ పార్టీ ఎమ్మెల్యే కలవడంతో కలకలం



భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి క్రమం తప్పకుండా గులాబీ పార్టీ నేతలు ఎవరో ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుస్తున్నారనే విషయం హార్ట్ టాపిక్ గా మారింది. ఆదివారం హైదరాబాదులో మంత్రి పొంగులేటితో కలిసి భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు సీఎం రేవంత్ రెడ్డిని తమ కుటుంబ సమేతంగా కలిశారు. కొంతకాలం గా కాంగ్రెస్ పార్టీలో చేరుతారని జరుగుతున్న ప్రచారానికి ఇది నిజమే అంటున్నారు కొందరు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఏకైక భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తమ కుటుంబ సమేతంగా సీఎంను ఆదివారం కలవడం కలకలం రేపింది. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్టు ఎమ్మెల్యే ఓ పక్క చెప్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల రిజల్ట్ వచ్చిన పది నిమిషాల నుండి కాంగ్రెస్ లో చేరతారని వార్తలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. ఇప్పుడు ఏమి జరుగ జరగబోతుంది. నిజంగా ఎమ్మెల్యే వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారా? భద్రాచలం నియోజవర్గం అభివృద్ధిపై మాత్రమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశారా? కారు పార్టీకి గుడ్ బై చెప్తున్నారా? అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాదులో ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటితో సీఎంను కలుసుకోవడాన్ని ఏ కోణంగా చూడవచ్చు. వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలిచిన పది నిమిషాల నుండే బి ఆర్ఎస్ పార్టీ మారబోతున్నారని, ప్రచారం జరిగిన దానిపై ఎమ్మెల్యే వెంకట్రావు క్లారిటీగా గులాబీ పార్టీ మారేదే లేదని మాజీ గులాబీ పార్టీ అధినేత కలకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకే పార్టీలో కొనసాగుతానని, కచ్చితంగా చెప్పిన కూడ కారు ఖాళీ కాబోతుందని విస్తృతంగా ప్రచారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మేడిగడ్డ పర్యటనలో వెళ్లిన బి ఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం తో ఎమ్మెల్యే వెంకట్రావు వెళ్లకపోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆది నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్నతెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశించి ఆఖరి క్షణం వరకు ఎదురుచూసిన తెల్లం కు టికెట్ దక్కకపోవడంతో గులాబీ పార్టీ నీ ఆశ్రయించారు. గులాబీ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదములతో భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 అసెంబ్లీ స్థానాలు ఉంటే తొమ్మిది స్థానాలు సిపిఐ, కాంగ్రెస్ కూటమి గెలుచుకోగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ గుర్తుపై గెలిచిన ఏకైక భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు కావడంతో అతడు కచ్చితంగా గులాబీ పార్టీ విడసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం బలంగా వినిపిస్తుంది. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం వచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిత్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ హయాంలో భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయింది. భద్రాచలం పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలి, అంటే గోదావరి కరకట్ట , గోదావరి వరదల ముంపు కాలనీలకు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అవసరమై ఉంటుందని, వేల కోట్లు కూడా పెండింగ్ పనులకు అవసరమై ఉండడంతో ఈ నేపథ్యంలోనే పార్టీ మారబోతున్నారని ప్రచారం ఊపందుకుంది. ఆదివారం కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెంకట్రావు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి పనులు గురించి ఒక మెమొరండా కూడా సమర్పించారు. నిజంగా భద్రాచలం అభివృద్ధి ఆకాంక్షించి కలవడం జరిగిందని ఎమ్మెల్యే వెంకట్రావు చెప్పినప్పటికీ, కచ్చితంగా ఆయన పార్టీ మారతారని విస్తృతంగా ప్రచారం జోరుగా బ్రేకులు లేని కారు లాగా వెళు తుంది. లోకసభ ఎన్నికల ముందా? ఎన్నికలు తర్వాత క్లారిటీ కోసం ఎదురు చూడవలసిందే. నిజంగా వెంకటరావు కూడా కాంగ్రెస్‌లో చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లా కచ్చితంగా 10 స్థానాలకు పది స్థానాలు, కాంగ్రెస్, సిపిఐ కూటమికి సంబంధించి నా ఖాతా అని చెప్పవచ్చు. గత జరిగిపోయిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల నుంచే పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్రియాశీలకముగా వ్యవహరించారు. అధికార పార్టీలో ఉంటూ ఆయన తిరుగుబాటు, బాహుట ఎగుర వేసి ,ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పది స్థానాలకు పది స్థానాలను గెలిపించి ఒక్క గులాబీ జెండాకు చెందిన ఏ ఒక్క నేతను కూడా అసెంబ్లీ గేటు తాకనీయనని, శబ్దం చేసినటువంటి నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హార్ట్ టాపిక్ గా కూడా మారింది. ఒకే ఒక్క భద్రాచలం స్థానం మిస్ కావడంతో మిగతా తొమ్మిది స్థానాలు కాంగ్రెస్ గెలుపుకై ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తుమ్మల క్రియాశీలకంగా వ్యవహరించి గెలిపించుకున్నారు. వెంకట్రావు కూడా అతి తక్కువ స్వల్ప మెజారిటీ 5500 మెజార్టీతో గెలుచుకోవడం జరిగిందని, అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోవడంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల సానుభూతి కూడాఆయన గెలుపుకు ఊతమిచ్చిందని కొందరు చెప్పుకుంటున్నారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఖచ్చితంగా అధికార పార్టీలో చేరకపోతే భద్రాచలం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందా? లేదా అనే కోణంలో ఆలోచనలో పడ్డట్టు సమాచారం. అంతేకాకుండ భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలు , నెరవేర్చాలి అంటే ప్రభుత్వ సహకారం అవసరమై ఉంది. కనుక క్రింది స్థాయి కేడర్ నుంచి వస్తున్నటువంటి ఒత్తిడిల నేపథ్యంలో పార్టి నిర్ణయం తీసుకుంటారనేది వినిపిస్తుంది. ఏం జరగబోతుందో వేసి చూడవలసిందే...

## పోలియో నిర్మూలన అందరి బాధ్యత - డాక్టర్ సతీష్ ఖండేల్వాల్.




ఇల్లందుటౌన్,సూర్య (మేజర్ న్యూస) – పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పల్స్ పోలియో అవార్డు గ్రహీత సంఘసంస్కర్త గాయత్రి పరివార్ యుగ్ నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పిలుపునిచ్చారు. ఆదివారం కళాసి బస్తి యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించి చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ ఖండేల్ వాల్ మాట్లాడుతూ సామాజిక కార్యకర్తలు తమ సేవలను పల్స్ పోలియో నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, అంగన్వాడీ టీచర్లు సిహెచ్ రమణి, అరుణ ఆయా, మాతంగి,ఎల్లాబాయి,మిడ్ డే మీల్స్ నిర్వాహకురాలు ఓరుగంటి సునీత రాణి,సంఘ కార్యకర్త మామిడి జయప్రకాష్ ,శైలజా రెడ్డి, పిల్లల తల్లిదండ్రులు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థలం కేటాయించేలా కృషి చేస్తాం

**– అసత్య ప్రచారాలతో పేదలను బయాందోళకు గురిచేయొద్దు**

**–పాత కొత్తగూడెం ఇంటి స్థలాలను సందర్శించిన సిపిఐ కౌన్సిలర్లు, నేతల బృందం**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– చోటామోటా నాయకుల అసత్య ప్రచారంతో ఇంటి స్థలానికి అర్హత సాదించిన నిరుపేద లబ్ధిదారులు అధైర్యపడొద్దని, అర్హులైన ప్రతి పెద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించేలా కృషి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారని సిపిఐ కౌన్సిలర్లు, నాయకుల బృందం స్పష్టం చేసింది. ఆదివారం పట్టణ పేదలకు పాతకొత్తగూడెంలో కేటాయించిన ఇంటి స్థలాలను ప్రతినిచ్చి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి స్థలాలు కేటాయించకుండా ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని కొందరు అసత్య ప్రచారం చేస్తూ రాజకీయ లబ్దిపొందేందుకు కుట్ర చేస్తున్నారని ఇది అవాస్తమని అన్నారు. పట్టాన పేదలకు ఇంటి స్థలాలకు అనాదిగా పోరాడుతుంది, పోరాడేది కేవలం కమ్యూనిస్టు పార్టీనేనని, సిపిఐ పోరాట ఫలితంగానే పాతకొత్తగూడెంలో పేదలకు స్థలాలు సిద్ధం చేసి డ్రాపద్ధతిలో కేటాయించడం జరిగిందని, ఇందులో జరిగిన అవకతవకలపై నిజమైన లబ్దిదారులకు స్థలం దక్కేలా కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందన్నారు. పేదల మనిషిగా పేరు సంపాదించుకున్న కూనంనేనిపై ఇలాంటి ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామని పేర్కొన్నారు. బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్ సిపిఐ జిల్లా, సమితి సభ్యులు టౌన్ జాయింట్ సెక్రెటరీ కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భుక్య శ్రీనివాస్, మునిగడప పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారి ప్రసాద్, పుట్టి భాగ్యలక్ష్మి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశానికి తరలిరావాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– రానున్న పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ అనుసరించే రాజకీయ విధానాలపై నిర్ణయం తీసుకునే ఎజెండా అంశంపై సోమవారం ఖమ్మం నగరంలోని ఎం బి గార్డెన్స్ లో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ మతతత్వ, కార్పొరేట్ బిజెపిని గద్దెదింపే లక్ష్యంతో సిపిఐ కార్యాచరణకు పూనుకుందన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిష చైర్మన్ మహమ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య, దండి సురేష్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని భద్రాద్రి జిల్లాకు చెందిన కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరుకావాలని సాబీర్ కోరారు.

## రెండు చుక్కలతో.పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**– వార్డుకౌన్సిలర్ కంచర్ల జమలయ్య**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్‌న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఎనిమిదవ వార్డులోని వివిధ సెంటర్లలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని 8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య రెండు చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీరో నుండి ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేపిచ్చి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాల్సిన అవసరం మనందరిపై ఉందని ఆయన అన్నారు. సెంటర్లకు రాలేను వారికి ఏఎన్ఎంలు' ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఐదో తారీకు వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 14 నెంబర్ ఏరియా పిఎస్ డాక్టర్ రాము శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్స్ , భాగ్యరేఖ పద్మ అంగన్వాడి ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈరోజు,రేపు ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం ఖమ్మం సూర్య బ్యూరో:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈరోజు , రేపు ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. పర్యటనలో భాగంగా ...నేడు ఉదయం 10గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి షోరూం ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. 11గంటలకు సత్తుపల్లిలోని ఎం.ఆర్ గార్డెన్స్ లో జరిగే జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి అక్కడే జరిగే సత్తుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలోనూ పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం ఐదుగంటలకు వైరా నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. రేపు ఐదవ తేదీనలి.... ఉదయం 10గంటలకు నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారన్నారు. 10.30గంటలకు తిరుమలపురంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. 10.45గంటలకు అక్కడే గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 11.00గంటలకు రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. 11.30గంటలకు నేలకొండపల్లిలో గ్రంథాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. 12.00గంటలకు అక్కడే నూతనంగా నిర్మించిన మోడల్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తాని తెలిపారు. అనంతరం సాయంత్రం నాలుగుగంటలకు డోర్నకల్ నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఆయా నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి : ఎంపీపీ వజ్జా రమ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని అమ్మగూడెం లో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారి నిర్మాణం కు ఆదివారం ఎంపీపీ వజ్జా రమ్య శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. అన్ని పంచాయతీలలో దశల వారీగా రహదారుల నిర్మాణం జరుగుతుందని అన్నారు.వేసవి లో తాగునీటి సమస్యలను గుర్తించి మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కారం చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు వివరించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అతికొద్ది కాలంలోనే పథకాలను అమలు చేస్తుండడంతో ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని అన్నారు.ఇకనుంచి అభివృద్ధిని మంత్రి పరుగులు పెట్టించే కార్యక్రమం మొదలయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి,అడపాల రామారావు,వాసంశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీడీఓ యం.యర్రయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రజాపాలన దరఖాస్తులు తప్పులు సరిదిద్దుకునేందుకు ప్రత్యేకంగా సహాయ కేంద్రం ను ఏర్పాటు చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...డిసెంబర్, జనవరి నెలలో ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల కోసం మండల కేంద్రంలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రజాపాలన దరఖాస్తులలో ఏమైనా తప్పులు,పొరపాట్లు జరిగితే సవరణ కోసం అవకాశం కల్పించినట్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ విషయం పై గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల గురించి తెలుసుకునేందుకు సహాయ కేంద్రం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అవకాశమును వినియోగించుకోవాలని సూచించారు.

# విజయవంతమైన పల్స్ పోలియో



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని వివిధ గ్రామాలలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ఎంపీపీ వజ్జా రమ్య పోలియో చుక్కలను ప్రారంభించారు.జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వైద్యాధికారి ఆర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.మండలం లోని వివిధ గ్రామా లలో జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్లు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో పీహెచ్ఎన్ కర్నాటి వాణి కార్యక్రమం ను ప్రారంభించారు.మొత్తం 21 కేంద్రాల వద్ద కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతమైనట్లు డాక్టర్ తెలిపారు.

# ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ దొండపాటికి ఘన సన్మానం



**మధిర : సూర్య (మేజర్ న్యూస్) :** మధిర మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన దొండపాటి వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రిక్రియేషన్ క్లబ్ పాలకవర్గ సభ్యులు స్థానిక ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మధిర మండలానికి జిల్లా స్థాయి పదవి దక్కింపజేసినందుకు పలువురు ఆయనను అభినందించారు గత ప్రభుత్వంలో డీసీసీబీ చైర్మన్ గా ఉన్న కూరాకుల నాగభూషణంపై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించి ఉపాధ్యక్షులుగా ఉన్న దొండపాటి వెంకటేశ్వరరావుని డీసీసీబీ చైర్మన్‌గా అధికారులు నియమించిన విషయం విదితమే.దొండపాటి ఖమ్మంపాడు సహకార సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం డీసీసీబీ డైరెక్టర్ గా నియామకం అయ్యారు. ఇటీవల ఆయన బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. గతంలో ఎంపీపీ గా , ఆత్మ కమిటీ చైర్మన్ గా, టీడీపీ , బీఆర్ఎస్ పార్టీలకు మండల ఆధ్యక్షులుగా పనిచేశారు. డీసీసీబీ చైర్మన్ గా పదవి దక్కడంతో పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మీడియా మిత్రులందరూ కలిసి ఆయనను పుష్పమాలలతో గౌరవించారు. ఈ సందర్భంగా దొండపాటి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధికి అందరి సహకారంతో శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. చైర్మన్ గా తాను రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రైతులకు సేవచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రిక్రియేషన్ క్లబ్ పాలకవర్గం, స్థానిక ప్రముఖులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్గా ప్రారంభోత్సవం



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో ఈద్గా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరంలో పల్స్ హాస్పిటల్ యాజమాన్యం షేక్ నిజాంఅలీ, డాక్టర్ అన్వర్, షేక్ ఏజాజ్ ఆర్థిక సహకారంతో ఈద్గా నిర్మాణం చేపట్టారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దొడ్డాను పరామర్శించిన :ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** తను రాజకీయాలలోకి ప్రవేశించినప్పటినుండి తన శ్రేయస్సును కోరుకున్న కుటుంబానికి చెందిన దొడ్డా వెంకటేశ్వరరావు త్వరితగతిన కోలుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆకాంక్షించారు. ప్రముఖ జిల్లా కాంగ్రెసు నాయకులు మరియు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాదరావు అన్న అయిన దొడ్డా వెంకటేశ్వరరావు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యుడు ఈ రోజు వారి ఇంటికి వచ్చి పరామర్శించారు. దొడ్డా వెంకటేశ్వరరావు, వరప్రసాదరావు లను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మరల కొద్ది రోజులలో మరోసారి సందర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, బొర్రా రాజశేఖర్, వైరా మండల పట్టణ అధ్యక్షులు శీలం కరుణాకర్ రెడ్డి, సీతారాములు, కట్ల రంగారావు, పొదిల హరనాథ్, బోళ్ల గంగారావు, పాలేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది





### -ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు చిన్నారి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారని అన్నారు గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు బొర్రారాజశేఖర్. వైరామున్సిపాల్ ఛైర్మెన్ సూతకానిజైపాల్. వైస్ ఛైర్మెన్ ముళ్ళపాటిసీతారాములు. జడ్పీటిసి నంబూరికనకదుర్గ.ఎంపిపి.వేల్పులపావని.కాంగ్రేస్ మండలఅధ్యక్షులు శీలంవెంకటనర్సిరెడ్డి. కట్లారంగారావు.పార్టీసీనియర్ నాయకులు పాలేటి నరసింహారావు. సయ్యద్అన్వర్. దార్నారాజా. దుర్గా. పణితిసీను. ఎదునూరిసీతారాములు. మండల అధికారులు వైద్య ఆరోగ్య సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆశీర్వదించిన ఎం.ఎల్.ఏ



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని ,5 సంవత్సారాల లోపు చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పోలీయో చుక్కలను వేపించటం ద్వారా భవిష్యత్ లో చిన్నారులకు ఎదురయ్యే వ్యాది నిరోదక శక్తిని పెంచవచ్చున్నారు. ఆదివారం ప్రారంభమైన పోలీయో చుక్కల కార్యక్రమాన్ని శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరై ప్రారంభించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్.టి.సి ప్రాగణం నందు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాల్లో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కులు వేసి ఆశీర్వదించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటని . ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయన్నారు. కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందని,ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని,ఇది అంటువ్యాధి కాదని, దీన్ని రాకుండా చెయ్యడానికి సింపుల్ ప్రాసెస్ పోలియో చుక్కల మందు ఒక్కటేన్నారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా వేస్తారని తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాలరాణి, కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సోసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు,పింగళి సామ్యూల్, వైద్యులు,సిబ్బంది ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# పోడు సాగు రైతుల నిరసన

### ఎమ్మెల్యే రాగమయికి వినతిపత్రం అందజేత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** అటవీ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పోడు సాగు రైతులు నిరసన వ్యక్తం చేశారు. 20 ఏళ్లుగా బహుజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను అటవీ శాఖ అధికారులు అడ్డుపడి స్వాధీనం చేసుకుంటామని ఇబ్బంది పెడుతున్నారని పోడు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పెనుపల్లి మండలం గంగదేవి పాడు గ్రామానికి చెందిన పోడు రైతులు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసి తమ గోడుని వెల్లబుచ్చారు. ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. పోడు సాగు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అటవీ శాఖ అధికారు లకు ఆమె సూచించారు. పోడు రైతుల సమస్య పై వెంటనే స్పందించడం పట్ల పోడు రైతులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, కుక్కా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు బానోతు జగన్, కుక్కా శ్రీను, పోడు రైతులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కేంద్రాన్ని పరిశీలించిన జెడ్పిపి సీఈవో

### మండల వ్యాప్తంగా పల్స్ పోలియో ప్రోగ్రాం ప్రారంభం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :**

పెనుబల్లి మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో, బస్టాండ్ లో మొదటి రోజు పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలను వైద్య సిబ్బంది అందించారు. ఈ సందర్భంగా వియ్యం బంజర పల్స్ పోలియో కేంద్రాన్ని జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎస్. వినోద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, ఎంపీడీవో అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి, పల్స్ పోలియో సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన బెటాలియన్ కమాండెంట్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని గంగారం 15వ పటాలము యూనిట్ హాస్పిటల్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని బెటాలియన్ కమాండెంట్ పి. వెంకట రాములు ఆదివారం ప్రారంభించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అనే సిద్ధాంతంతో పల్స్ పోలియోను ప్రారంభించి ఈనాడు భారతదేశంలో పోలియో కేసులను తక్కువ చేస్తున్నటువంటి సిబ్బంది ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపారు. 05 సంవత్సరలలోపు ఉన్న పిల్లలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారతదేశం నుండి పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని ఆంకాక్షించారు.ఈ సందర్భంగా బెటాలియన్ నుంచి వచ్చినటువంటి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ. లు జె.లెనిన్ బాబు, యం. సతీష్ కుమార్ ,రెడ్డి,జి. భాస్కర్, ఆర్.ఎస్.ఐ.లు బి. నాగేశ్వరావు ,డి. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్ లైన్ (ప్రజాపంథా) ప్రదర్శనతో ఎరుపెక్కిన ఖమ్మం

**-మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల యూనిటీ మహాసభల సందర్భంగా నగరంలో భారీ ప్రదర్శన**





**ఖమ్మం (సూర్య బ్యూరో) :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా), పిసిసి - సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ రివల్యూషనరీ ఇన్సియేటివ్ మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు, కళాకారులు పాల్గొన్న ప్రదర్శన ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణం నుండి ప్రారంభం అయింది. జడ్పీ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ వరకు ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో వేలాదిమంది కళాకారులు పాల్గొన్నారు. ప్రదర్శనలో ఎక్కువ మంది ఎర్ర చొక్కాలు, మహిళలు ఎరుపు రంగు చీరెలను ధరించడంతో ప్రదర్శన మొత్తం ఎరుపు మయం అయింది. ఖమ్మం నగరంలోని వ్యాపారులు బయటకు వచ్చి ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ప్రదర్శనలో మూడు విప్లవ పార్టీల అగ్ర నాయకులు అగ్రస్థానంలో నిలిచారు. విప్లవం కోసం ఐక్యమవుదాం అంటూ, ఆర్ ఎస్ ఎస్, బిజెపి ఫాసిస్టు శక్తులను ఓడించడానికి ఐక్యమవుదాం అంటూ ప్రదర్శన లోని కార్యకర్తలు నినదించారు.



# ధన్యజీవి పాకాల పాటి హనుమయ్య

**ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ధన్యజీవి పాకాల పాటి హనుమయ్య అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని నూకలంపాడు గ్రామానికి చెందిన పాకాల పాటి హనుమయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు ఆదివారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. హనుమయ్య మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. హనుమయ్య సిపిఐ పార్టీకి ఎంతో కృషి చేశారని ఆయన కొనియాడారు. గ్రామంలో పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. ఆయన పార్టీకి తుది శ్వాస వరకు పనిచేశారని ఆయన మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు తెప్పాల సత్యం, అమరనెని వీరభద్రం, గ్రామ నాయకులు నల్లపటి నరసింహారావు, కృష్ణయ్య, బద్రియ, రుక్మాయ, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :** ఏన్కూరు గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఆదివారం అల్యూమిని పూర్వ విద్యార్థులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. పరీక్ష ప్యాడ్లు, పెన్నులను సుమారు 80 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు ఉన్న పేరు ప్రతిష్టలను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాసరెడ్డి, పూర్వ విద్యార్థులు పి కృష్ణారావు, వి భాస్కర్, సిహెచ్ వెంకన్న, కే ప్రవీణ్ కుమార్, జి కృష్ణయ్య, జి భాస్కర్, వి సురేష్ బాబు, పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# మిషన్ భగీరథలో భారీ అవినీతి : ఎమ్మెల్యే రాగమయి





**ప్రతిపక్షాలకు చంపపెట్టుగా 6 గ్యారంటీ పథకాలు అమలు**

**ఇకపై ప్రజల బాగోగులు నా బాధ్యత**

**మంచి నీటి సమస్య పరిష్కారం దిశగా చర్యలు**

**బోర్ వెల్స్, మోటార్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథలో భారీ అవినీతి జరిగిందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విమర్శించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి నల్లాని మాయమాటలు చెప్పారని చాలా గ్రామాల్లో మంచి నీటి సమస్య తాండవిస్తుందని గత ప్రభుత్వ పాలకులను ఆమె దుయ్యబట్టారు. నియోజకవర్గ పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులతో బోర్ వెల్స్, మోటారు భూమి పూజ చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీటి సమస్యను తీర్చేందుకు మొదటి విడతగా రూ.1కోటి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి మహిళా ఎమ్మెల్యేగా గెలిపించి మీ బాధ్యతను నెరవేర్చారని ఇకపై ప్రజల బాగోగుల బాధ్యత తనపై ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ముందడుగుగా విద్య వైద్యంపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఆమె తెలిపారు. రానున్న వేసవిలో మంచినీటి సమస్య తీర్చేందుకు మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల సహకారంతో రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పై ప్రతిపక్షాలు విమర్శలకు చంపపెట్టుగా రూ.500 కు వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు అమలు చేసిందని త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు అవుతుందని ఆమె అన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ నేత మట్ట దయానంద మాట్లాడుతూ...నియోజక వర్గంలో చాలా గ్రామాలలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గత ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని ఆరోపించారు. నియోజకవర్గంలో నీటి ఎద్దడిని తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీఓ వాల్మీకి కిషోర్, గూడూరు మాధవరెడ్డి,శీలం వెంకటేస్వర రెడ్డి, పసుమర్తి విశ్వనాథ్, వేముల కృష్ణయ్య, కావిటి సత్యనారాయణ, రాజబోయిన కోటేశ్వరరావు, సతీష్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఈడ కమలాకర్,గద్దె శ్రీను, దొంతు మాధవరావు, కావిడి శ్రీను, వంగా నిరంజన్ గౌడ్, వంగా దామోదర్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన వాయిదా



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఈ రోజు సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో జరగాల్సిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గారి పర్యటన అనివార్య కారణాల రీత్యా వాయిదా పడింది. ఈ మేరకు పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించాలని కోరారు. తదుపరి పర్యటన తేదీ వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని తెలిపారు.

# పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ రేగూరి వాసవి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొరట్లగూడెం గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు చుక్కలు వేసి ప్రారంభించిన ఎంపీటీసీ రేగూరి వాసవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు మరవక మీ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు.పిల్లల జీవితానికి రెండు పల్స్ చుక్కలు చాలా ప్రాముఖ్యమని చెప్పారు.తల్లిదండ్రులు అందుబాటులో ఉన్న సెంటర్లలో తప్పక పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,అంగన్వాడి టీచర్,ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# ధరణి స్పెషల్ డ్రైవ్ పకడ్బందీగా నిర్వహించాలి

**ఖమ్మం ఆర్డీవో గణేష్**



**బోనకల్, సూర్య(మేజర్ న్యూస్):** ధరణి స్పెషల్ డ్రైవ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో గణేష్ సూచించారు. బోనకల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. దరణిలో పెండింగ్ భూ సమస్యలు, వాటి పరిష్కారాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో భూ సమస్యల పై నిర్వహించిన విచారణ నివేదికలను ఎప్పటికపుడు జిల్లా కార్యాలయాలకు పంపాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారం కొరకు అంకితభావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, గిర్థావర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రహదారులు నిర్మాణంచేసి పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 3:** మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, వ్యవసాయ ప్రాంతమే కాక, పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామం వద్ద పిడబ్ల్యూడి రోడ్ నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ. 6.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, భీమవరం గ్రామం వద్ద భీమవరం నుండి గోసవీడు వరకు రూ. 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, భవానిపురం గ్రామం వద్ద భవానిపురం నుండి కాచవరం వరకు రూ. 16 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మధిర మండలం రొంపిమల్ల వద్ద రొంపిమల్ల నుండి యెందుపల్లి వరకు రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ పనులకు, జాలిముడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్ నుండి జాలిముడి ప్రాజెక్టు వరకు రూ. 52 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, వ్యవసాయమే కాక పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో యెండపల్లి గుట్ట ను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలనే చర్యలు చేపట్టామన్నారు. గుట్టను సర్వే చేసి, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, యూనిట్ల స్థాపనకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో పారిశ్రామిక వాడకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన అన్నారు. రొంపిమల్ల గ్రామంలో వందశాతం దళితబంధు అమలు చేశారని, మంజూరు పోగా మిగులు మొత్తం జమకు, ఇప్పటికి తీసుకున్న డబ్బుతో చేసిన వ్యాపారం, లాభాలు, లబ్దిదారులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జాలిముడి ప్రాజెక్టు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండు మండలాలకు త్రాగు, సాగునీరు అందిస్తూ నీటి వనరులు ఎక్కువగా వున్న ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి తో, ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వారు సేదదీరే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల





ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవనంలో స్టూడియో నిర్మించి, టెక్నాలజీ సహాయంతో ఆన్లైన్ తరగతులు ముందస్తుగా షెడ్యూల్ తెలియజేసి చేపడతామన్నారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, ఒకే ప్రాంగణంలో ఒకే కాంపౌండ్ లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాలు నిర్మించనున్నట్లు ఆయన అన్నారు. పనులన్నింటికి నిధుల కేటాయింపు ఇప్పటికే చేసినట్లు, ప్రకటించే పథకాల అమలుకు ముందుగానే నిధుల కేటాయింపులు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

2018-19 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ న జీతాలు లేవని, ప్రభుత్వం మార్చి 1 న సంపూర్ణంగా ఉద్యోగులందరికి ఫస్ట్ నే జీతాలు అందజేసినట్లు తెలిపారు. 3,69,200 మంది రెగ్యులర్, 2,88,000 మంది పెన్షనర్లకు మార్చి 1నే జీతాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఉద్యోగులను ప్రభుత్వం అర్థం చేసుకుందని, ఉద్యోగులు, ప్రభుత్వం ప్రజల కోసం చేసే కార్యక్రమాలు అలసత్వం లేకుండా అందించాలని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుబండారు నరసింహారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,వేజెండ్ల సాయికుమార్,అనుములు కృష్ణారావు,సముద్రాల పురుషోత్తం, మండల కాంగ్రెస్ పార్టీమహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ, ఎంపీటీసీలు వేమిరెడ్డి ప్రవళిక, శీలం జయలక్ష్మి, సొసైటీ చైర్మన్లు వెన్నపూస కృష్ణారెడ్డి,మండల నాయకులు కడియం శ్రీనివాసరావు,జంగా పుల్లారెడ్డి, బూసుపల్లి వెంకటరెడ్డి, ఇస్మాయిల్, వెంకట నరసయ్య, యన్నం పిచ్చిరెడ్డి,ఎస్ కే భాష,శీలం వెంకటరామిరెడ్డి,మల్లెల లక్ష్మణరావు,గుడ్డేటి బాబురావు,తల్లపరెడ్డి నాగిరెడ్డి,రాజీవ్ గాంధీ, వేమిరెడ్డి వెంకటరెడ్డి, తలపరెడ్డి రత్నాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు శీలం శారద,వేమిరెడ్డి త్రివేణి,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పీఆర్ ఇ ఇ వెంకట్ రెడ్డి, ఎఫ్డిఓ బాబు, తహశీల్దార్ ఉషా సరదా,ఎంపిడివో సురేందర్, మధిర మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీ, కాంగ్రెస్ యువజన నాయకులు అద్దంకి రవి కర్నాటి రామారావు పాటిబండ్ల సత్యంబాబు కోటా రాజేందర్ తాసిల్దార్ ఎంపీడీవో అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమజాజానికై పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి



### - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం(సూర్య బ్యూరో):** పోలీయో రహిత సమాజానికై పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కేంద్రంనందు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోలో కార్యక్రమంలో భాగంగా 0-5 ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో తగిన ఏర్పాట్లు చేసినట్లు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు పంపిణికై జిల్లా వ్యాప్తంగా 1.30 లక్షల మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని, వారందరికీ పోలియో చుక్కలు అందించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ, మున్సిపాలిటీ ఇతర శాఖల సిబ్బందిని సమకూర్చడం జరిగిందని, రెండు రోజుల పాటు (సోమవారం, మంగళవారం) సిబ్బంది ఇంటింటికీ తిరిగి, ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోనివారు ఉంటే గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యారోగ్యశాఖతో పాటు ఐసీడీఎస్, విద్య, పురపాలక, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల, డాక్టర్ లక్ష్మి లోహిత, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్






**ఖమ్మం (సూర్య బ్యూరో) :** నగరంలో వైరా రోడ్డు సమీపంలో ఖమ్మం డిస్ట్రిక్ట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నూతన ఆఫీస్ కార్యాలయాన్ని ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ప్రారంభించారు . ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ ఒక యూనిట్ గా ఉండి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు . అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్లకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళల్లో ఉంటాయన్నారు . డాక్టర్లు మరియు సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో ఐక్యమత్యంగా , కలిసిమెలిసి ఉండాలి అన్నారు . లీడ్ తీసుకుని సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ లతో సమావేశాలు నిర్వహించి ట్రైనింగ్ క్యాంపులు పెట్టి వారి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . ఈ అసోసియేషన్ మరింత బలోపేతంగా ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నిషన్ అందరికీ హార్థిక శు భాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గుండెపోటు నరేష్ , వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ , సెక్రటరీ క్రాంతికుమార్ , లవ్ కుమార్ , ట్రీజరర్ వంకాయల నవీన్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరు పాల్గొన్నారు .

# పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు..

**-ఐదేండ్ల లోపు పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి**
**-పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.**
**-కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**
**-మున్సిపాలిటీ పరిధిలో ముమ్మరంగా పోలియో చుక్కల కార్యక్రమం**
**-ఆరో వార్డులో చిన్నారులకు చుక్కలు వేసిన కాపు సీతాలక్ష్మి**



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – పిల్లల నిండైన జీవితానికి రెండు చుక్కలు ఎంతో ముఖ్యమని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదేండ్ల లోపు పిల్లలకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు బాధ్యతాయుతంగా పోలియో చుక్కలు వేపించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ముమ్మరంగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఆరో వార్డులో చిన్నారులకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు వచ్చే అనేక వ్యాధుల్లో పోలియో ఒకటని, ఇది వస్తే, పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి, కాళ్లు, చేతులూ వంకర అవుతాయని, కొన్ని కేసుల్లో మెదడుకి కూడా వ్యాపిస్తోందని, ఇలా అవయవాలకు వైకల్యం సంభవిస్తుందని తెలిపారు. ఇది అంటువ్యాధి కాదని దీన్ని రాకుండా చెయ్యడానికి సింపుల్ ప్రాసెస్ ఉందని అదే చుక్కల మందు అని పేర్కొన్నారు. ఈ మందును పుట్టిన పిల్లల నుంచి 5 ఏళ్ల వయసు లోపు పిల్లలకు ఏటా ఒక రోజు ఉచితంగా వేస్తారని, అందులో భాగంగానే ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్ పోలియో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా పోలియో చుక్కలు వేపించాలని తెలిపారు.

## పోలియో చుక్కలు మీ పిల్లల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షణ

**– కౌన్సిలర్ బండి నరసింహారావు**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని లెనిన్ నగర్, మేదరబస్తి 19 వార్డులో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్‌లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు రెండు చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీరో నుండి ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షణ అని తెలిపారు. సెంటర్లకు రాలేను వారికి ఏఎన్ఎంలు' ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి ఐదో తారీకు వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పి.సత్యవతి, ఏఎన్ఎం అన్నపూర్ణ, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హైకోర్టు న్యాయవాదికి సన్మానం



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వ హైకోర్టు న్యాయవాదిగా నియమింపబడిన భూక్య మంగీలాల్ నాయక్ ను సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఆదివారం సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. మండలంలోని తావూరియాతండాలో జన్మించి, లంబాడి హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన వ్యక్తి భూక్య మంగీలాల్ నాయక్ అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు గిరిజన ముద్దుబిడ్డ, గిరిజన సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశారని, కాంగ్రెస్ పార్టీలో చేరి మండల నాయకత్వం నుండి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా చేయడం జరిగిందని ,దాని తర్వాత టిపిసిసి రాష్ట్ర కార్యదర్శిగా గాను ఎదిగిన నాయకుడు భూక్య మంగీలాల్ నాయక్ అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బిడ్డ భూక్య మంగీలాల్ నాయక్ సేవలను గుర్తించి హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్రు నాయక్, మోతిలాల్, భూక్య లక్ష్మణ్ నాయక్ ,హరికిషన్ నాయక్, రమణ నాయక్, పాండు నాయక్ ,రవీందర్ నాయక్, సరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంటు స్తంభం తొలగింపు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు సహకారముతో మండలంలోని సోంపల్లి గ్రామపంచాయతీలో గంద్రగొడ్లపల్లి గ్రామంలో రూ 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినాయి.అట్టి సిసి రోడ్డుని నిర్మాణం చేపట్టేందుకు కరెంటు స్తంభం అడ్డం రావడంతో గ్రామస్తులు ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. 15 రోజులు గడిచిన సమస్య పరిష్కారం కాకపోవడంతో గ్రామస్తులు మోరంపల్లి బంజర్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. అక్కడే ఉన్న విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించి వెంటనే విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరొక చోట వేసి గ్రామస్తుల సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభాన్ని తొలగించి సమస్య పరిష్కరించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ బోరెం సంపత్ కుమార్ ,గాదె నర్సిరెడ్డి, బర్ల గోపాలకృష్ణ, పండగ రాములు, బర్ల బాలకృష్ణ, విద్యుత్ శాఖ లైన్ మెన్ పాల్గొన్నారు.

# చర్లలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరం

**-ఏజెన్సీలో అత్యాధునిక వైద్య సేవలు అందించడం అభినందనీయం**
**– జడ్పీటిసి ఇర్పా శాంత,ఎంపీపీ కొందండ రామయ్య**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం నేతాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం చర్ల జడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత ఎంపీపీ కోదండ రామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాల్లో పేద ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అలాగే భద్రాచల పట్టణంలో అధునాతన పద్ధతిలో లాప్రోస్కోపి వైద్య సేవలు, శ్వాసకోస పల్మనాలజి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం శుభ పరిణామమని వారు పేర్కొన్నారు.నేతాజీ హాస్పిటల్ ఛాతీ వైద్యనిపుణులు ఎస్ జగదీష్ , డాక్టర్ సుకన్యరెడ్డిలు మాట్లాడుతూ మేము ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజల కోసం అదునాతనమైన పరికరాలతో నొప్పిలేని లాప్రోస్కోపి వైద్యసేవలతో పాటు మెరుగైన వైద్యసేవలు అందించడం కోసం భద్రాచలంలో నేతాజీ హాస్పిటల్ ప్రారంభించామని తెలియజేశారు.పేద ప్రజలకు తమ వైద్యశాల నుంచి ఉచిత వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో చర్లలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, విజయవంతం చేసినందుకు ప్రజలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులతో పాటు అవసరమైన వారికి ఉచితంగా గుండెకు సంబంధించిన ఈసీజీ , హెచ్ బీ % రక్త పరిమాణ శాతం, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు నరసింహరెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మండలం అధ్యక్ష ఎన్నిక



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ఆర్యవైశ్య మహాసభ మండలం అధ్యక్ష ఎన్నిక ,వర్గ సభ్యుల ఎన్నిక ఆదివారం కూర శ్రీధర్ అధ్యక్షతన ప్రస్తుత ప్రెసిడెంట్ వారి షాప్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా తెల్లాకుల డైమండ్ రావు ని అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. వారి అనుమతితో మిగతా కార్యవర్గ ఎన్నిక జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 25 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి మాజీ అధ్యక్షులు కూరా శ్రీధర్, ఆర్యవైశ్య జిల్లా ప్రముఖులు ధారా రమేష్, ఐదు గ్రామపంచాయతీ ఆర్యవైశ్యులు ఐకమత్యంగా కోరుకున్నారు.ఈ సమావేశంలో ఎం వెంకటేశ్వర్లు ఫారెస్ట్ సిహెచ్ నాగేశ్వరరావు, బి రఘురాం. వెచ్చా శ్రీరాములు, సంతోష్, వై మోహన్ రావు .వి శ్రీనివాస్ ,సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ శ్రావణ్ కుమార్, ఉప్పల మధు, వంకాయల సాయి ప్రసాద్ ,దారా రమేష్ ,సిహెచ్ రఘు ,జి జగన్నాథం, జి నాగేశ్వరావు, వి నరేష్,టి అశోక్, టి రమేష్, కే పవన్ కుమార్,ఎం రమేష్, ఎస్వీఎస్ నాగరాజు, సిహెచ్ అనంత్ కుమార్, డి ధీరజ్, ఉప్పల వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు, సభ్యులు, హాజరైయ్యారు.

# పసి బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక ఆయుధం రెండు పోలియో చుక్కలే



**-పోలియో రహిత సమ సమాజస్థాపనకు పోలియో చుక్కలు వేయించాలి**

**-పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం శేఖరం బంజర పీహెచ్సీలో పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పోలియో చుక్కలు వేసి పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక ఆయుధం ఈ రెండు పోలియో చుక్కలేనని , పోలియో రహిత సమ సమాజస్థాపనకు ప్రతి తల్లిదండ్రులు 0 నుండి 5 సం" వయసున్న చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ తెలిపారు. పోలియో చుక్కలు వేసేందుకు జిల్లాలో 97,572 మంది చిన్నారులను గుర్తించినట్లు వివరించారు. 925 కేంద్రాలతో పాటు అదనంగా 38 మొబైల్ టీములు, 33 ట్రాన్సిట్ పాయింట్లు ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 427 మంది, అంగన్వాడీ సిబ్బంది 1933, ఆశా కార్యకర్తలు 1440, ఇతరులు 191 మొత్తం 3991 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వివరించారు. గోదావరి పరివాహాక ప్రాంతాలైన ఇసుకదిబ్బలో పోలియో కార్యక్రమం నిర్వహణకు బోటు ఏర్పాటు చేశామని, అదేవిధంగా కొండవాయిలో వ్యాక్సిన్ వేసేందుకు మోటారు బైక్ టీము ద్వారా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న మూడు రోజుల పాటు ఆశాలు, ఏఎన్ఎం లతో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు పరిశీలన చేపించి చుక్కలు వేయు విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలియో చుక్కలు కార్యక్రమం నూరు శాతం పూర్తి చెయ్యాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమాల్లో వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవీఎల్. శిరీష, డాక్టర్ బాలాజీ నాయక్ పిఓ సి.హెచ్.ఐ, డాక్టర్ కృష్ణ కుమారి, నాగభూషణం సి.హెచ్.ఓ వైద్య సిబ్బంది, పాల్వంచ డిప్యూటీ తహసిల్దార్, పట్టణ ఆరోగ్య కేంద్ర ఏ.ఎన్.ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం




**- బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు జి ఆనంద్ గౌడ్**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - అణగారిన బీసీ వర్గాల అభివృద్ధి కేవలం బిజెపి తోటే సాధ్యమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జి ఆనంద్ గౌడ్ అన్నారు.ఆదివారం కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఓబీసీ సామాజిక సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నారన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా కులవృత్తులు చేసుకునే వారికి ఆర్థిక తోడ్పాటు అందించటం ఎంతో సంతోషకరమని, ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కు కొనడానికి అవకాశం కలిగిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీసీ కమిషన్ కు చట్టబద్ధత కల్పించడం, క్యాబినెట్లో 27 మంది బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించాలని , బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో అధిక ప్రాధాన్యతనిస్తూ బీసీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో విశ్వకర్మ యోజన పథకానికి అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బీసీలందరిని భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులై బీజేపీ కి ఓటు వేసే విధంగా ప్రయత్నించాలని కార్యకర్తకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కోశాధికారి ఆకారం రమేష్, ఓబీసీ జిల్లా బిట్రగుంట క్రాంతి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, ఓబీసీ జిల్లా కార్యాదర్సులు సాయిరాం, జతంగి కృష్ణ, ఓబీసీ జిల్లా ఇంచార్జి లక్ష్మణ చారి, కేశగాని శ్రీనివాస్ గౌడ్, గొడుగు శ్రీధర్, రపాక రమేష్, గంధం నాగేంద్ర ప్రసాద్, వెలిశెట్టి రామారావు, భోగి చందర్ రావు,మీసాల దుర్గారావు, మాధవ్,రెవెళ్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలుచేశాం

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ఆరు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలను అమలుచేశామని మిగిలిన రెండు గ్యారంటీలను కూడా త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత రెడ్డి అమలుచేస్తారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ లో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లు తీసి లబ్దిదారురాలికి బిల్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికీ 200 లోపు యూనిట్లు ఉచితంగా అందించడం గర్వకారణమంగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను పేదలకు, అర్హులకు అందించడమే లక్ష్యమన్నారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బత్తుల వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గుర్రం ఉపేందర్, ఏడీ వేణు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మోరంపల్లిబంజర్ ఉపసర్పంచ్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, నాయకులు బాదం రమేష్ రెడ్డి బర్ల నాగమణి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలోని ప్రజలు జీరో నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు తప్పకుండా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని,నిండు జీవితానికి రెండు చుక్కలు అవసరమని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని బోడు ఎక్స్ రోడ్ సెంటర్లో పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించారు. పుట్టిన చిన్నారి నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సులానగర్ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి. దినేష్, వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు ఇస్లావత్ రెడ్డి,మూడు సంజయ్ నాయక్, గజ్జల రామ్ శేఖర్, టేకులపల్లి ఎస్సై ఎస్.కె సైదా రాహుఫ్, బండ్ల రజిని తదితరులు మాజీ ఉప సర్పంచ్ కె.సురేష్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. టేకులపల్లి మండలంలోని బోడు ఆరోగ్య ఉప కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమంలో ఎంపీపీ భూక్యరాధ పాల్గొన్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





అశ్వారావుపేట,సూర్య(మేజర్న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేటలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు వేశారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిన్నారికి పోలియో చుక్కలు వేసిన అనంతరం మాట్లాడారు. వేసవి కాలం వలన ఎండలు ఎక్కువగా ఉన్నాయని మధ్యాహ్నం టైమ్ లో చిన్నపిల్లలకు ఇబ్బంది లేకుండా చూడాలని, అశ్వారావుపేట నియోజకవర్గం మొత్తం అవసరం ఉన్న చోట తప్పకుండ నీడ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది కి తెలియజేసారు. ఇంకా ఏదైన అవసరం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని వైద్య సిబ్బంది కి తెలియజేసారు. అలాగే ఈ రోజు పోలియో చుక్కలు మిస్ అయిన వారు రేపు, ఎల్లుండి, కూడా అవకాశం ఉందని కంగారు పడకుండా వినియోగించుకోవాలని, పిల్లలకు ఎండ తగలకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు చూచించారు. అనంతరం బస్టాండ్ ఆవరణను పరిశీలించిన జారె బస్టాండ్ ప్రాంగణం ఎప్పుడూ శుభ్రంగా ఉండే విధంగా చూడాలని సంబంధిత దుకాణ దారులకు, నిర్వాహకులు సూచించారు. అనంతరం మండలంలోని వినాయకపురం పిహెచ్‌సిని ఎమ్మెల్యే జారె సందర్శించారు. అక్కడ జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఏజెన్సీ ఉన్న ఈ వైద్యశాలలో ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం వైద్య సిబ్బంది ఎమ్మెల్యే జారెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలి

**–మండల వ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమం**



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని స్థానిక ఎంపీపీ మంజు భార్గవి వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య జడ్పిటిసి హనుమంతరావు డిప్యూటీ తాసిల్దార్ అనూష డాక్టర్ రేవంత్ డాక్టర్ సంఘమిత్ర అన్నారు. పోలియో ఆదివారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని దాని ద్వారా పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించి బంగారు కవితవ్యానికి బాటలు వేయవచ్చని అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ నేటికీ కొందరికి అవగాహన లేక పిల్లలకు పోలియో చుక్కలు వేయించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామయ్య హెల్త్ సూపర్వైజర్స్ రమాదేవి, రమేష్, వైద్య సిబ్బంది లక్ష్మి, నరేష్, శ్రీధర్, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**–పల్స్ పోలియో ప్రారంభించిన జడ్పీటీసీ శ్రీలత**



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు ఎంతో కీలకమని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మోరంపల్లిబంజర పీహెచ్సీ పరిధిలో లక్ష్మీపురం సబ్ సెంటర్ లో పల్స్ పోలియో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆమె ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ తల్లిదండ్రులు 0–5 ఏళ్ల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యాన్ని జయించాలన్నారు. అనంతరం పీహెచ్సీ వైద్యురాలు లక్ష్మీసాహితీ మాట్లాడుతూ పీహెచ్సీ పరిధిలో నాలుగు రూట్లుగా విభజించి 44 బూత్లలో పోలియో చుక్కలు వేయించడం జరిగిందన్నారు.ఎమొత్తం నాలుగు రూట్లలో 44 బూత్లలో 4090 మంది పిల్లలకు 3978 మందికి చుక్కలు వేయించి 97.35శాతం పోలియో శాతం నమోదు చేయడం జరిగిందన్నారు. వలసకూలీలు, అటవీప్రాంతాలలోమొబైల్ టీం ద్వారా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో ప్రమీల, తహశీల్దార్ ముజాహిద్, ఎంఈవో సున్నం సమ్మయ్య, సోమ్లా, సత్యవతి, డీపీఎంవో పి.శ్రీనివాసరావు, హెచ్ఐవో రవి, రమణమూర్తి పాల్గొన్నారు.

# తెలంగాణలో కొలువుల జాతర

**– నిరుద్యోగులకు అండగా నిలిచిన తెలంగాణ సర్కార్..**

**–ఏ ప్రభుత్వాలు విడుదల చేయలేని అంత పెద్ద మెగాడీఎస్సీ న విడుదల చేసిన సీఎం.**

**–హర్షం వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు చింతిరాల అరుణ్...**



భద్రాచలం సూర్య (మేజర్న్యూస్)– తెలంగాణ సర్కార్ 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల జీవితాలలో సీఎం రేవంత్ రెడ్డి వెలుగులు నింపుతున్నాడని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చింతిరాల అరుణ్ కుమార్ అన్నారు.అమరవీరుల ఆశయసాధనకై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.పది ఏండ్లు అధికారంలో ఉండి ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ప్రజలను, నిరుద్యోగులను మోసం చేస్తూ నిరుద్యోగుల జీవితాల్లో తో గులాబీ పార్టీ ఫుట్బాల్ ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వము ఏడదికి 2కోట్ల ఉద్యగాలు ఇస్తాం అని మోసం చేసిన ఘనుడు ప్రధానమంత్రి మోడీ అన్నారు.కేంద్ర ప్రభుత్వము గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలు చీకటి ప్రేమికుల అని ఎద్దేవా చేశారు. తెలంగాణ యువతను మోసం చేసిన పార్టీలకు నిరుద్యోగుల ఉసురు తగులుతుందని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో విడుదలైన డీఎస్సీ 10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు విద్యార్థులకు అండగా నిలిచిన ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజల ఆశీర్వాదంతో అధికారం చేపట్టిన రెండు నెలలో 37 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి పార్టీ ఓడిపోవడం తధ్యమని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.మోడీ ప్రైవేట్ సంస్థలకు గొప్ప చెప్పిన ప్రభుత్వ రంగ సంస్థలను మళ్లీ ప్రభుత్వ ఆధీనంలో పనిచేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వము అలర్ట్ గా ఉందన్నారు. ఏ ప్రభుత్వాలు విడుదల చేయలేని అంత పెద్ద మెగా డీఎస్సీ విడుదల చేసి నిరుద్యోగుల భవిష్యత్తుకు అండగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి కి యువసేన కాంగ్రెస్ నాయకులు చింతిరాల అరుణ్ కుమార్ అభినందనలు తెలిపారు.

# పోలియో చుక్కలు వేయించాలని ప్రచార నిర్వహించిన ఘూజీ,ప్రమోద్ కుమార్.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఆదివారం పోలియో దినం సందర్భంగా బాలాజీ నగర్ సంజయ్ నగర్ లో బాలాజీ నగర్ ఎంపిటిసి దాస్య ప్రమోద్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఘూజి ఐదు సంవత్సరంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రచారం నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన పోలియోకేంద్రంలో పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని బాలాజీ నగర్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం పుష్ప , ఆశ,కల్పన , అంగన్వాడీ టీచర్ నీరజ , గ్రామ ప్రజలు దుర్గా , సాంబ , బిక్షమయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మార్చి 6,7, 8 తారీకులలో పగిడిద్దరాజు జాతర.

గుండాల, సూర్య (మేజర్న్యూస్)– శ్రీ మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మార్చి 6, 7, 8 తారీకులలో గుండాల మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వనదేవతల ఆశీర్వాదాలు పొందాలని జాతర నిర్వాహకులు, అర్రె%శీ% వంశీయులు, తలపతులు పిలుపునిచ్చారు. జాతర విజయవంతం కై ఆదివారం యాపలగడ్డ సమీపంలోని జాతర ప్రాంగణంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వాహకులు, అరెం వంశీయులు, తలపతులు తదితరులు పాల్గొన్నారు.



# పథకాలు సద్వినియోగం చేసుకోండి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ..**

చర్ల ,సూర్య(మేజర్ న్యూస్)- ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారంతా వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీమలమర్రి మురళి అన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే నాలుగు పథకాలు అమలు చేసింది అని మిగిలిన రెండు గ్యారెంటీలో కూడా మరి కొద్ది రోజుల్లో అమలు చేస్తారని స్పష్టం చేశారు.నెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం సంతోషకరం. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని, రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించడం అందుకు అనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలని తెలపడం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా రాష్ట్రంలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క, ఇతర మంత్రులు సమక్షంలో హైదరాబాద్ లో ప్రారంభించారు.



ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న అర్హులైన గృహం విద్యుత్ వియోగదారులకి మార్చి నెల నుండి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ బిల్లు పథకం అమలు చేయబడుతుందని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకోగా మిగిలిపోయిన అభ్యర్థుల సైతం ఎవరైనా ఉంటే ఆ ధైర్య పడకుండా తమ అప్లికేషన్లకు తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు మరియు కరెంటు మీటర్ బిల్లు జత చేసి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని రసీదు పొందగలరు బీ ఆర్ యస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి దారుణంగా దెబ్బ తిన్నదన్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని ఆయన తెలిపారు.దేశంలో కొన్నేళ్లుగా గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరుగుతున్నాయని అయినప్పటికీ ఈ పెరిగిన ధరనుంచి సామాన్య మహిళలకు ఊరట కలిగించేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రకటించారని అన్నారు. రూ 500 కి గ్యాస్ సిలిండర్ ద్వారా రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు ఎటువంటి ఇబ్బందుల అయినా ఎదుర్కొని ప్రజా పాలన సాగిస్తుందని గిరిజన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డీ యస్ సీ ద్వారా 11062 పోస్టులకు నోటిఫికేషన్ నిర్వహించడం నిరుద్యోగులకు శుభసూచికం అని అన్నారు.ప్రతీ నెల ఒకటవ తారీకునే జీతాలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసింది అని, కరకట్ట నిర్మాణం పనులు మొదలుపెట్టి భద్రాచలం వాసుల కష్టాలు తీరుస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో భద్రాచలం అభివృద్ధికి ఒక పైసా కూడా నిధులు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు ఏది ఏమైనా సామాన్యులకి బడుగు బలహీన వర్గాలకి ఆశాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వమే అని మరోసారి గుర్తు చేశారు.

## పల్స్ పోలియో విజయవంతం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-గుండాల మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల కేంద్రంలో గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్, గుండాల ప్రభుత్వ వైద్యాధికారి ఘంటా మనిష్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో మొత్తం ఐదు సంవత్సరాల లోపు 1763 చిన్నారులు ఉండగా 1698 చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయడం జరిగిందని అన్నారు. దీంతో 95 శాతం పల్స్ పోలియో నమోదు అయిందని అన్నారు. మిగతా వారికి కూడా వారి ఇంటి వద్దకు వెళ్లి పోలియో చుక్కలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీహరి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాము సహాయక కమిటీ ఆధ్వర్యంలో నీలి వారి కుటుంబ సభ్యుల అన్నదానం



చర్ల , సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మీ కోసం మేమున్నాం టీం వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 120 వ వారం కార్యక్రమంలో భాగంగా, స్వర్గీయ నీలి అప్పారావు-నాగరత్నం ల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల నీలి కృష్ణవేణి-ములకా అప్పారావు తదితరులు వితరణతో ఆదివారం మధ్యాహ్నం చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 250 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది.ఈ విధమైన అన్నదానాలతో తమతమ శుభకార్యాలను పేదలతో పంచుకుంటే ఎంతో పుణ్యం లభిస్తుందని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు నీలి విజయ్, నీలి నందు. నీలి ప్రసాద్ , సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారికి పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్) – కేంద్ర ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఇల్లందు స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారికి పోలియో చుక్కలు వేసిపల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారి మురళి కృష్ణ మాట్లాడుతూ మొత్తం 24 బూతులు, రెండు ట్రాన్సిటివ్ కేంద్రాలు,ఒక మొబైల్ టీమును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇల్లందులో 0 నుండి ఐదు సంవత్సరాల చిన్నారులు 3905 మంది మంది పోలియో చుక్కలు వేయవలసిన వారు ఉన్నారని తెలిపారు.అదనంగా బస్టాండ్ కరెంట్ ఆఫీస్ వద్ద కేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులు కూడా పోలియో చుక్కలు వేయించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం రెండు రూట్లు ఏర్పాటు చేసి ఇద్దరు రూటు ఆఫీసర్లతో పాటు మెడికల్ ఆఫీసర్, సిహెచ్ఓ,ఎస్ఈఓ, డిపిలు కూడా పర్యవేక్షణలో పాల్గొన్నారని తెలిపారు. మొత్తంగా 3,835 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 98.2% సాధించినట్లు ఆయన తెలిపారు. ఈరోజే కాకుండా రేపు నాలుగవతేదిలో కూడా మిగతా పిల్లలకు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు అంకపాక నవీన్ కుమార్,వార రవి, వైద్యులు డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ అలీ, సిహెచ్ఓ వి.స్వర్ణ లత, డిపిఎం గన్యా హెల్త్ ఎడ్యుకేటర్లు టి విజయ్ కుమార్, రూట్ ఆఫీసర్ రమణ, విజయ,అంగన్వాడి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన అశ్వాపురం సీఐ.



మణుగూరు,సూర్య (మేజర్న్యూస్ )- మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో అశ్వాపురం పోలీస్ స్టేషన్ నూతన సీఐ అశోక్ రెడ్డి పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసారు.

## శివలింగాపురం పలు ఏరియాలను సందర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )- మండలపరిధిలోని శివలింగాపురం పలు ఏరియాలను పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు. అనంతరం వారు మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతూ సైడ్ డ్రైనేజీల్లో చెత్త పూడికలను తీసి వేయాలని వర్షాకాలంలో ఇబ్బందులు కలగకుండా పరిసరాలన్నిటిని పరిశుభ్రంగా ఉంచాలని ,అభివృద్ధి గురించి పలు సూచనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్)- మండలపరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో ఊకె రామయ్య కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు తెలుసుకొని ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి,షరుపుద్దిన్, మండల కో-అప్షన్ సభ్యులు ఖదీర్, ఎంపీటీసీ ఎనిక రవి, బూరెడ్డి వెంకటరెడ్డి,పర్వత నరేష్, త్రిపురారి నెహ్రు,తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలపై స్పష్టతనివ్వాలి



**-ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం స్పష్టత నివ్వాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు.శనివారం కొత్తగూడెం కార్పొరేట్ లో కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాలలో జనరల్ బాడీ సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడి మూడు నెలలు పూర్తికావస్తున్నప్పటికీ, హైకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాల జీవోలను అమలు చేయడంలో కానీ, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచే విషయంలో కానీ సానుకూలంగా ఉన్నామని చెబుతూనే వేతనాలను పెంచకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.సింగరేణి యాజమాన్యం కూడా వేతనాలను పెంచే విషయంలో, పెండింగ్ లో ఉన్న జెఏసి ఒప్పందంలోని అంశాలను అమలు చేసే విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ,కొత్తగా వచ్చిన సింగరేణి చైర్మన్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని కానీ ఎటువంటి ఫలితం రావడంలేదని విమర్శించారు.బ్యాంకుల ద్వారా చెల్లించే ప్రమాద బీమా విషయంలో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఏ బ్యాంకులలో బ్యాంకు ఖాతాలను కొనసాగించాలి అనేదానిపై మార్గదర్శకాలను తెలుపాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను పెంచడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి భారం పడదని,ఇప్పటికైనా వేతనాలను పెంచే విషయంలో స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు.సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు నిరాశతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల ఇతర సమస్యల గురించి అసెంబ్లీ సమావేశాలలో,సింగరేణి యాజమాన్యం దగ్గర గతం కంటే కొంత మెరుగుగా చర్చలు జరుగుతున్నప్పటికీ వేతనాల పెంపుదళలో జాప్యం జరగడం సరికాదని విమర్శించారు.తక్షణమే సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల కోడ్ లోపల సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని లేనియెడల నిరసనలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఏం చంద్రశేఖర్, కే నరసింహారావు, వినోద, శంకర్, అనసూర్య,శాంత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )-మండలపరిధిలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా చిన్నారులకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పోలియో చుక్కలు వేశారు.

## పోలియో చుక్కల కార్యక్రమాన్ని సందర్శించిన ఎంపీపీ ముత్తినేని సుజాత



అశ్వాపురం,సూర్య (మేజర్న్యూస్)-పోలియో దినోత్సవ సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాదికారి సంకీర్తన ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై మాట్లాడుతూ 5 సం"ల వయస్సులోపు ప్రతి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ కే ఖదీర్,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.ల

## టేకులపల్లి లో 96.4% పోలియో చుక్కలు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- టేకులపల్లి మండలంలో 96.4 శాతం పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం వేయడం జరిగిందని సులానగర్ ప్రాథమిక వైద్య అధికారి దినేష్ ఆదివారం తెలిపారు. మండలంలో 4606 మంది ఐదు సంవత్సరాలు లోపు పిల్లలు ఉండగా ,మొదటి రోజు 4441 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ తెలిపారు. రేపు , ఎల్లుండి ఇల్లు తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో మిగతా పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,గుజ్జా విజయ ,ఫార్మసిస్ట్ ధర్మపురి రవికుమార్ ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నట్లు వైద్యాధికారి తెలిపారు.

## ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్(ఐఎస్జిఎఫ్)ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మిదేవిపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ కనకదుర్గ,ఇండియా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, లైఫ్ మెంబర్ ఎం. జ్యోతిరాణి, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండపునేని సతీష్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా వర్కర్ యశోద,అంగన్వాడి టీచర్లు అంజమ్మ , దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ కిషోర్ రెడ్డి ని సన్మానించిన మండల గజిటెడ్ ప్రధానఉపాధ్యాయులు..




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )- స్థానిక ఎస్సై కిషోర్ రెడ్డి ని మండలంలో ఉన్న వివిధ పాఠశాలల గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈనెల 18వ తారీకు నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షల సెంటర్ల గురించి వివరించి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని ఆయనను కోరారు.ఈ క్రమంలోనే ఎస్సై కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా డిపార్ట్మెంట్ నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ దిశలోనే నేడు జిల్లా నుండి వచ్చిన పదోతరగతి ప్రశ్న పత్రాలను స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే లక్ష్మి, గిరిజన బాలుర కళాశాల ప్రిన్సిపాల్ నాయక్, దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ, జగపతిరావు, స్థానిక జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు ఎస్.కె మస్తాన్ వలి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ లో అంగరంగ వైభవంగా డీపీఆర్ఓ వీడ్కోలు సభ...



**-పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) - భద్రాద్రి జిల్లా డీపీఆర్ఓ గా ఉద్యోగబాధ్యతలు నిర్వహించి ఇటీవలే జరిగిన బదిలీల్లో భాగంగా భూపాలపల్లి వెళ్తున్న శీలం శ్రీనివాస్ రావు ను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ భవన్ లో కవులు, కళాకారులు, శ్రేయోభిలాషులు ఉపాధ్యాయులు అందరూ కలిసి డీపీఆర్ఓ శీలం శ్రీనివాస్ రావు చేసిన సేవలను కొనియాడి ఆయన తమకు అందించిన ప్రోత్సాహాన్ని తెలిపడం చూస్తుంటే ఆయన వ్యక్తిత్వం అర్ధం చేసుకోవచ్చని అన్నారు.

# పట్టణంలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ క్యాంప్ రావడం సంతోషం




**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -కొత్తగూడెం పట్టణంలో సింగరేణి కాలరీస్ మహిళ జూనియర్ కాలేజీలో ఇంటర్ స్పాట్ వేల్యూషన్ క్యాంపు రావడం చాలా సంతోషమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని స్థానిక సింగరేణి జూనియర్ మహిళా కళాశాలలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (475 అసోసియేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబి అధ్యాపకుల కోరిక మేరకు ప్రభుత్వం, ఇంటర్ బోర్డు ఈ నిర్ణయం చేయటం చాలా మంచి నిర్ణయం అని , ఈ క్యాంపును విజయవంతం చేయడానికి అధ్యాపకులు అందరూ కృషి చేయాలని తెలిపారు. క్యాంపు వచ్చినందుకు సంతోషం తెలియజేస్తూ , అధ్యాపకులు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి సులోచన రాణి మేడం మాట్లాడుతూ బలరాం నాయక్, ఐ ఆర్ ఎస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ వి కె శ్రీనివాస్ డైరెక్టర్ ( ఎస్సిసిఎల్ )సింగరేణి లిమిటెడ్ వెంకటేశ్వరరావు జీఎం ఎడ్యుకేషన్ ఎస్ సిసిఎల్ సహకారంతో, ఇంటర్ స్పాట్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగిందని ,దీనివలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ, సోషల్ వెల్ఫేర్ ,కే జివి బి , మోడల్ స్కూల్ , ప్రైవేట్ మొదలైన 170 జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 900 మంది అధ్యాపకులకు ఈ క్యాంపు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని భావించి ఇంటర్ బోర్డు అధికారులు ఈ కళాశాలలో ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ నికోలస్ , కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి , ప్రిన్సిపల్ అసోసియేషన్ నాయకులు శేషు బాబు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జాస్తి రమేష్ , పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయభాస్కర్, గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా నాయకులు విజయకుమార్, ,475 రాష్ట్ర మహిళా కార్యదర్శి షాహినా సుల్తానా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్బి475 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నందికొండ వెంకన్న, తోర్తి జాన్ జాన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగేశ్వరరావు ,రాష్ట్ర కౌన్సిలర్స్ రవీంద్రబాబు, లక్ష్మీనారాయణ కోశాధికారి దుమ్ముగూడెం శ్రీనివాస్, 475 ఏ ఎస్ ఎస్ ఎన్ ఖమ్మం జిల్లా నాయకులు బండి ఈశ్వర్, వివిధ సంఘాల నాయకులు బండి వెంకటేశ్వర్లు ,బాలస్వామి, శ్రీను ,బండి లక్ష్మణ్, వివిధ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని క్యాంపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజ కి తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డ్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ జయప్రద , ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిటిసి ఆర్తి మక్కడ్



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీలో గల తిలక్ నగర్ నాలేరియా, ఎర్రగడ్డ సబ్ సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపిటిసి ఆర్తి మక్కడ్ ఆదివారం ప్రారంభించారు. తల్లిదండ్రులు 0-5 ఏళ్ల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, ఆశ లు మనీలా, లక్ష్మి ,ఏఎన్ఎం జ్యోతి రాణి, ఆశ ధనలక్ష్మి, నీరజ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

**-ఎస్సి ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం రీజియన్ లో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎస్సి ,ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం వారు సింగరేణి సి,ఎండీ ని కోరారు. ఆదివారం సింగరేణి కాలరీస్ ఎస్సి ,ఎస్టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆఫీస్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతం కాబట్టి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తే ఈప్రాంతపు నిరుద్యోగులైనటువంటి ఫిట్టర్ , ఎలక్ట్రీషియన్ , డిప్లొమా , బి టెక్ చేసిన నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వడం వలన నిష్ణాతులై స్వయం శక్తి మీద బ్రతకటానికి అవకాశం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించినవారు అవుతారన్నారు.కావున ఈవిషయంలో చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరామ్ చొరవ తీసుకొవాలన్నారు.కొత్తగూడెంలో రీజియన్ లో ఏర్పాటు చేయాలని నిరుద్యోగ యువతకు ఉజ్వల భవిష్యత్తుకు బరోసా కల్పించాలని కోరుచున్నామన్నారు.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎస్ సి ,ఎస్ టి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరా వు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్, ఊట్ల గణేష్, మీసాల శ్రీహరి, కెడెం మనీష్ విక్టర్, యం నర్సింగరావు, బూర్గుల రామారావు, మొగిళిపాక రవి,తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిల్లీ రైతాంగ పోరాటం మోడీ పాలన కు చరమగీతం




-

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్.**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- గత నెల 13 వ తేదీ నుండి డిల్లీ సరిహద్దుల్లో హర్యానా,పంజాబ్ రైతాంగం చేస్తున్న పోరాటం కేంద్రం లోని మోడీ,బీజేపీ ప్రభుత్వ పాలన కి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చరమ గీతం పాడబోతున్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు.ఆదివారం స్టడీ సర్కిల్ ఇన్చార్జి ఎ. జె.రమేష్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ లో అయన హాజరై మాట్లాడుతూ హర్యానా,పంజాబ్ రైతాంగ పోరాటాన్ని వివరిస్తూ 2022 లో 379 రోజుల పాటు డిల్లీ సరిహద్దుల్లో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వం లో జరిగిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని,స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం వీరోచిత పోరాటాన్ని సాగించారని,స్వాతంత్ర్య పోరాటం తరవాత దేశం లో సుదీర్ఘ కాలంగా జరిగిన పోరాటం రైతాంగ పోరాటమే అని వెంకట్ అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి మోడీ నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నామని,రైతాంగాన్ని క్షమించమని,రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేసిన అనంతరం మాత్రమే రైతాంగం పోరాటాన్ని విరమించారని అన్నారు.కానీ ఆచరణ లో మాత్రం మోడీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని,పైగా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దొడ్డి దారిన అమలు చేస్తున్నారని, దీనితో తిరిగి రైతాంగం ఫిబ్రవరి 13 నుండి పోరాటాన్ని ప్రారంభం చేశారని అన్నారు.పోరాటం లో ఉన్న రైతాంగాన్ని పిలిచి ఇప్పటికీ ఐదు సార్లు చర్చలను మంత్రుల బృందం చేసినప్పటికీ తూతూ మంత్రంగా చర్చలు జరిపారన్నారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు సమస్య,స్వామి నాథన్ కమిషన్ సిఫారసులను అమలు,రైతులపై కేసులు ఎత్తివేయడం,లాఖింపుర్ ఘటనలో రైతుల చావుకి కారణమైన మంత్రి ని క్యాబినెట్ నుండి తొలగించడం వంటి సమస్యలపై స్పష్టమైన సమాధానం చెప్పలేదన్నారు.పైగా పోరాటం లో ఉన్న రైతాంగం పై కాల్పులు జరిపి ఒక యువ రైతుని కాల్చి చంపారని, డిల్లీ సరిహద్దుల్లో దేశ సరిహద్దుల్లో సైనికులను పెట్టినట్లు పోలీస్ యంత్రాంగాన్ని పెట్టీ రైతులపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారని, నిర్బంధాన్ని సైతం ఎదుర్కొని తీవ్ర ప్రతిఘటన రైతాంగం చేస్తున్నదన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ వినాశకర విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16 న కార్మికవర్గం, రైతాంగం కలిసి జరిపిన సమ్మె సైతం డిల్లీ రైతాంగ పోరాటాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళిందన్నారు. రైతాంగానికి కార్మిక వర్గం తోడు కావడంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదన్నారు.వ్యవసాయాన్ని కార్పొరేట్ల పరం చేయడానికి మోడీ తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళి,వాటి దుష్ఫలితాలను వివరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, భూక్యా రమేష్, నాయకులు డి.వీరన్న, యస్.లక్ష్మి, ఊపేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను జాతరకు ఆహ్వానించిన ఆలయ మేనేజర్...



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆదివారం అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను గడుగులపల్లి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మార్చి 7 నుండి 9 వరకు అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి జాతరకు ఎమ్మెల్యేని ఆహ్వానించి పత్రికను అందజేశారు. 8వ తేదీ రాత్రి జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివరాత్రి జాతరలో భాగంగా జరిగే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తానని, జాతరకు వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేసి ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా చూడాలని మేనేజర్ కు సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, గుజ్జా పూర్ణచంద్రరావు, ఆలయ సిబ్బంది సంపత్, తదితరులు ఉన్నారు.

# సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం అడహాక్ కమిటీ ఎన్నిక...పగడాల మంజుల



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి, మార్చి 3) సింగరేణి మండల మున్నూరు కాపు సంగం అడహాక్ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని పగడాల మంజుల అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కారేపల్లి లో పగడాల మంజుల అధ్యక్షతన మండల మున్నూరు కాపు కులస్తుల ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు మండలంలోని ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అడహాక్ కమిటీని 9 మంది సభ్యులతో ఏర్పాటు చేశాము అధ్యక్షులుగా గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్ కార్యదర్శి, వాకాటి సురేష్ కోశాధికారి, గణితి రామారావు, ఇప్ప సత్యం,పగడాల నాగేశ్వరరావు, ఉంగరాల సుదాక ర్, హనుమకొండ నరేష్,నూకల శ్రీధరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీ మే నెల చివరి వరకు మండలంలోని అన్ని గ్రామాలలో కాపు గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తారు. అనంతరం మండల శాశ్వత కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యతకు, సమానత్వానికి పాటుపడతామని,వారి సాధక బాధలకు మండల కమిటీ తరపున అండదండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.మండల కమిటీ సభ్యులుగా మమ్మల్ని ఎన్నుకున్నందుకు మండలం మున్నూరు కాపు సంఘం కులస్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

# ఘనంగా దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

-చర్లపల్లిలో పండగ వాతావరణం

-ప్రత్యేక పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





సింగరేణి సూర్యా మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి మార్చి 3)మండల పరిధిలోని చర్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను గ్రామస్తులు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ క్రమంలో భాగంగా.. ఆదివారం సాయంత్రం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ శ్రీ శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయమును చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ ఆంజనేయ స్వామి కరుణ కటాక్షాలు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, పాడి పంటలతో వెలసిల్లాలని ఆయన ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ దాసాంజనేయ స్వామి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేఘశ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి





బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండల కేంద్రంలోని మేఘ శ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. దీనితో పాటు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపుకు నేటికి విజయవంతంగా 42వ క్యాంపు చేరింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పోటు ప్రసాద్ పాల్గొని మేఘశ్రీ హస్పటల్ నూతన బిల్డింగ్ ను ప్రారంభించిన అనంతరం క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధిర తాలుకాలో కమ్యూనిస్టు ఉద్యమ బలోపేతం చేయడంలో తూము ప్రకాశరావు కృషి ఎనలేనిదన్నారు. కలకోట, రాయన్నపేట దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు కలకోట చేపల సొసైటీ దళితులకు చెందేలా పోరాటం చేసి, ఆ పోరాటంలో సఫలికృతమయ్యారని, బంజర భూములకు పేదలకు దక్కేలా భూపోరాటం చేశారన్నారు. ప్రకాశరావు మరణించి నేటికి 41 సంవత్సరాలు అవుతున్నా, ఈ ప్రాంత ప్రజలు గుండెల్లో నేటికి చిరస్మరణీయుడిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను బత్తినేని చారిటబుల్ ట్రస్ట్, ఆయన కుటుంబీకులు, సిపిఐ మండల సమితి కొనసాగించడం అభినందనీయమన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, నారాయణపురం సహకార సంఘం అధ్యక్షులు బత్తినేని నాగప్రసాదరావు, వారి సతీమణి బత్తినేని నీరజలు మాట్లాడుతూ.. బిపి, షుగర్ వ్యాధులులతో బాధపడుతున్నవారు వైద్యంకోసం ఖమ్మం, ఇతరత్ర పట్టణాలకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని, వీరికి నెలకు వేల రూపాయిలు ఖర్చు అవుతుందన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశ్యంతో బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును రూపొందించి ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలు ఈ క్యాంపును సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రముఖ వైద్యులు పారుపల్లి గొర్కి తనయులు, ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు పారుపల్లి నిశాంత్ మాట్లాడుతూ... నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మన అలవాట్లు అనేక అనారోగ్య సమస్య లకు దారితీస్తున్నా యన్నా రు. పిల్లలు మొదలు యువత, మధ్య వయస్సు వారిపై వివిధ రూపాల్లో ప్రభావాన్ని చూపిస్తున్నాయని తెలిపారు. మిగత శరీర అవయవాల మాదిరిగానే ఎముకలు, కీళ్లు ఎంతో ప్రాధాన్యత చోటుచేసుకున్నాయన్నారు. వయస్సు పెరిగే కొద్ది శరీరలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయని, చిన్న ప్రమాదాలకే ఎముకలు విరగడం జరుగుతుంచన్నారు. ప్రతి -సంవత్సరానికొకసారి వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యులను సంప్రదించడం వల్ల చాలా అనారోగ్య సమస్యల నుండి బయట పడవచ్చ న్నారు. ఈ వైద్య క్యాంపులో మేఘశ్రీహస్పటల్ ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు డి సాయికుమార్ బిపి, షుగర్ వైద్య సేవలు అందించగా, ఎన్వి రావు డెంటల్ మల్టీస్పెషాలిటీ ప్రముఖ దంత వైద్యనిపుణులు జంగా నిఖిల్ కుమార్, నోటిలో పుండ్లు, మచ్చలు, క్యాన్సర్ నిర్ధారణ వైద్య నిపుణులు వైద్య నలమల్ల శిల్పలు వైద్య సేవలు అందించారు. నేత్ర హైకేర్ వైరా శ్రీకాంత్ కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి, అతి తక్కువ ధరలకే కళ్లజోళ్లను అందజేశారు. ఈ క్యాంపును క్యాంప నిర్వాహకులు, ఆర్ఎంపిపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, యంగల గిరిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బండారుపల్లి వెంకయ్య, ప్రకాశరావు సతిమణి తూము సుశీలమ్మ, ఆయన సోదరి బండారుపల్లి జానకి, సెపేట జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఎలూరి పూర్ణచంద్, ఎలూరి కృష్ణప్రసాద్, బోళ్లప్రసాద్, దారగాని కృష్ణ, బిళ్ల విశ్వనాధం, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి దందా..!

-చిరునోములలో యదేచ్ఛగా మట్టి అక్రమ తోలకాలు

-మూడు ట్రాక్టర్ లను పట్టుకున్న పోలీసులు

-అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తప్పవు







బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండలంలోని చిరునోముల గ్రామంలో అక్రమ మట్టి దందా రోజు రోజుకు రెచ్చిపోతుంది. నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది మట్టిని తవ్వి ట్రక్కుల కొద్ది అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్కులు ధనార్జన చేస్తున్నారు. మండల కేంద్రంలోని సంబంధిత అధికారులు అందుబాటులో ఉండని సెలవు దినాలను తమ అక్రమ మట్టి వ్యాపారానికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా మట్టి ధరలను పెంచుతూ యదేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. నిబంధనల మేరకు మట్టితోలకాలు జరపాలంటే మైనింగ్, రెవెన్యూ అధికారుల నుండి అనుమతి తీసుకోవాలి. కానీ ఈ నిబంధనలేవీ తమకు పట్టనట్లుగా వీరి వ్యవహార శైలి ఉంటుంది. అక్రమ తోలకాలు జరిపే ట్రాక్టర్లకు చాలావరకు నంబర్ ప్లేట్స్ ఉండకుండా జాగ్రత్త పడతారు. ఇదిలా ఉండగా రెవెన్యూ శాఖకు క్షేత్రస్థాయిలో సమాచారం అందించే వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థ లేకపోవడం మట్టి అక్రమార్కులకు మరింత ధైర్యాన్నిచ్చింది. మండల పరిధిలోని చిరునోముల, లక్ష్మీపురం రెవిన్యూ గ్రామాలలో అక్రమ మట్టితోలకాలు జరుగుతున్నాయి. చిరునోములలో ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు అక్రమార్కులు మట్టి తోలకాలు జరిపారు. ఈ అక్రమ తోలకాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న స్థానికులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహశీల్దార్ పున్నం చందర్ విషయాన్ని పోలీసులకు తెలపడంతో వారు అక్రమ మట్టి తోలకాలు జరుపుతున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. అనుమతులు లేకుండా ఎవరైనా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ పున్నం చందర్ హెచ్చరించారు. అక్రమ మట్టి తోలకాలు జరిపే అక్రమార్కుల ఆగడాలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు..

**- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ దొడ్డా**



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

సమాజంలో చిన్నారుల నిండు జీవితానికి రెండే చుక్కలని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు పేర్కొ న్నారు. ఆదివారం తల్లాడలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత స్రరాలు నిండిన ప్రతిఒక్కరూ పోలియో చుక్కలను వేయించుకోవాలని సూచించారు. తల్లాడ మండలంలోని ప్రతి గ్రామంతో పాటు ప్రధాన కూడళ్ళ వద్ద కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఆయా సెంటర్లో చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో రహిత తెలంగాణగా ఉండాలంటే ప్రతి ఒక్కరు రెండు చుక్కలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో వాటర్ సప్లైకు అంతరాయం

**సూర్య మేజర్ న్యూస్:-**

నేడు ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ లో వాటర్ సప్లై లో అంతరాయం ఏర్పడిందని కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదివారం ప్రకటనలో తెలిపారు.జీళ్లచెరువు నుంచి ఖమ్మం వచ్చే వాటర్ పైప్లైన్ రిపేర్ ఉన్నందున,నేడు (సోమవారం) ఖమ్మం లో వాటర్ సప్లై కి అంతరాయం ఏర్పడినదని అన్నారు. నేడు ఖమ్మంలో ఎక్కడ వాటర్ సప్లై ఉండదని, నగర ప్రజలందరూ గమనించలని విజ్ఞప్తి చేశారు.

# దానవాయి గూడెం సబ్ స్టేషన్ పరిధిలో

## -విద్యుత్ సరఫరా నిలిపివేత.

**సూర్య మేజర్ న్యూస్:-**

రఘునాథ పాలెం మండలం దానవాయి గూడెం సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడి సంజీవ్ రెడ్డి తెలిపారు.కామంచికల్ లోరోడ్డు వెడల్పు మరమ్మతు కారణంగా విద్యుత్ సప్లై నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.పవర్ సప్లై నిలిపివేయు ఏరియాలు కామంచికల్,ముత్యాల గూడెం,పడమటి తండా,జాన్ బాద్ తండా లకు వర్తించునని చెప్పారు.

# చుక్కల మందుకు చక్కటి స్పందన

**-పల్స్ పోలియో విజయవంతం**
**-గ్రామగ్రామాన పల్స్ పోలియో కేంద్రాల ఏర్పాటు**
**-చిన్నారులకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**







**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

చుక్కల మందుగా చక్కటి స్పందన లభించిందని, చిన్నారుల చక్కటి జీవితానికి పోలియో చుక్కల మందు ఎంతో దోహదపడుతుందని తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీఓ ఎల్ రాజు, మండల ప్రాథమిక వైద్యురాలు డా. స్రవంతి లు అన్నారు. బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్పోలియో కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలున్న ప్రతి తల్లిదండ్రులు బాధ్యతతో చుక్కల మందును వేయించి పోలియో రహిత సమాజం నిర్మిద్దాం అన్నారు. పోలియో రహిత లక్ష్యం సాధించి మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయిద్దామని పిలుపునిచ్చారు. ఎంపీపీ కంకణాల సౌభాగ్యం తూటీకుంట్లలో, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, తహశీల్దార్ పున్నం చందర్, బోనకల్ ప్రాథమిక పాఠశాలలో ఎల్ రాజు, బోనకల్ ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో వెలుగు ఏపీఎం పద్మలత లు ఆయా బూతుల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీల్లో 29 పోలియో కేంద్రాల ద్వారా 2734 మంది చిన్నారులకు చుక్కల మందు వేయనున్నట్లు మండల ప్రాథమిక వైద్యురాలు డా. స్రవంతి తెలిపారు. ఈనెల 4,5 తేదీలలో కూడా ఇంటింటికీ పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమంలో సిబ్బంది పాల్గొనున్నట్లు ఆమె పేర్కొన్నారు. బోనకల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో బూత్ ను ఇంచార్జ్ ప్రొగ్రాం ఆఫీసర్ డా. లక్ష్మీనారాయణ పరిశీలించారు. పల్స్ పోలియో సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్-1 గుగులోతు లక్ష్మణ్, సిహెచ్ఓ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, బోనకల్ పంచాయితీ కార్యదర్శి దామాల కిరణ్, స్టాఫ్ నర్సులు, అంగన్వాడీ సూపర్వైజర్ లు, ఏ ఎన్ ఎం లు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రజకులకు అండగా ఉంటా

**-విరివాడకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది.**
**- రజకుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది**
**-ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్**
**-ఘనంగా రజక సంఘం అధ్యక్షుడు విరివాడ ప్రమాణ స్వీకారం**







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

రజకులకు అండగా ఉంటానని,రజక సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న విరివాడకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ .ఆదివారం వేంసూరు రోడ్డులో గల దోబీఘాట్లో రజక సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన వీరివాడ నాభూషణం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు ళులర్పించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దోబీఘాట్ చుట్టూ ప్రహారీ గోడ, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి, అభివృద్ధికి నిధులు విడతల వారీగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రజకులకు ప్రభుత్వం అండదండలు ఉంటాయన్నారు.నూతన అధ్యక్షుడు విరివాడ నాగభూషణం మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను తూ.చా తప్పకుండా అందరి మన్ననలు అందేలా నిర్వర్తిస్తానని, పేద రజకులకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ,అభివృద్ధి పథకాలు స్థానిక శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర నాయకులు డా.దయానంద్ సహకారంతో అందేలా చూస్తానన్నారు.రజక సంఘం పెద్దలు,నాయకులను కలుపుకుంటూ రజకుల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్,చింతల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, కొవ్వూరు మాధవరావు, తెలంగాణ రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మయ్య, గుండాల కృష్ణయ్య, గారపాకుల కృష్ణయ్య, పాలకొల్లు రాధాకృష్ణ, నాగవరపు సుబ్బారావు, పంతంగి నర్సింహారావు, మరికంటి - సత్యనారాయణ, మదపాటి శ్రీనివాసరావు, పంతంగి సాంబశివరావు, రాయల కోటేశ్వరరావు, కోట సత్యనారాయణ, నునుగొండ శ్రీనివాసరావు, గుంపెన ప్రసాద్, నాగేశ్వరరావు,ఈలపోలు రాంమూర్తి, నిమ్మగడ్డ శ్రీనివాసరావు,నిమ్మగడ్డ శ్రీకాంత్, విరివాడ అజయ్, టోపీ శ్రీను, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్ పద్మజ్యోతి, ఎండి కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్ష మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి..

## -ప్రజా పోరాటాలలో రాచర్ల పాత్ర చెరగనిది
## -చీమలపాడులో రాచర్ల మహాలక్ష్మి సంస్మరణ సభలో వక్తలు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి 3)ప్రజాస్వామ్య బద్ధ పాలనను ప్రజలు ఆకాంక్ష అని దానికి అనుగుణంగానే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ మట్టి కరిపించి,కాంగ్రెస్‌కు పగ్గం కట్టారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పీ.సోమయ్య అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం చీమలపాడులో అమరజీవి రాచర్ల మహాలక్ష్మి సంస్మరణ సభ యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగింది. ఈసభలో సోమయ్య మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు చేయకుండా తాత్సరం కూడా ఓటమికి కారణమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చిందని వాటిని అర్హులందరికి అమలు చేస్తేనే ప్రభుత్వంపై భరోసా పెరుగుతుందన్నారు. పాలక, ప్రతిపక్ష నాయకులు భేషాజాలకు పోకుండా నిర్మాణాత్మక పాత్ర పోషించి ప్రజల మెప్పు పొందాలని సూచించారు. కారేపల్లి మండలంలో సీపీఎం నిర్వహించిన ప్రజాపోరాటాలలో రాచర్ల కుటుంబం పాత్ర చెరగనిదని మహాలక్ష్మి భర్త సాయుధపోరాట యోధుడు రాచర్ల జయరామయ్య చీమలపాడు ప్రాంతంలో అమరజీవి మాలోత్ నాను తో కలిసి అనేక పోరాటాలలో పాలుపంచుకోని పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. రాచర్ల కుటుంబం పార్టీకి ఉద్యమకేంద్రమని వారి కుమారులు అమరజీవులు రాచర్ల శ్రీను,శేఖర్‌లు సైతం కడవరకు పార్టీ కోసం శ్రమించారని కొనియాడారు. మహాలక్ష్మి భర్త జయరామయ్య వెంట నడిచిన ఆదర్శ మూర్తి అని కొనియాడారు అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా పోరాటాలు నిర్మించాలని సూచించారు.ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర. నాయకులు వజ్జా రామారావు, సూరబాక ధనమ్మ, పల్లబోయిన కొండలరావు, మన్నెం బ్రహ్మయ్య,సర్వయ్య కరపటి రాంబాయమ్మ,ఎరిపోతు భద్రయ్య, మాలోత్ శోభన్ మాలోత్ రామకోటి, వీరస్వామి,కిషన్,రణధీర్, మహాలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 200 వందల యూనిట్లు ఉచిత విద్యుత్తులో ప్రభుత్వ నిబంధనలు సవరించాలి

## -తెల్ల రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టాలి



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు లో ప్రభుత్వ నిబంధనల సవరించాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన స్టడీ సర్కిల్ లో బొంతు రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు అందిస్తామని హామీ ఇచ్చి అమలు లోకి తెచ్చారు అని మహిళలు ఉచిత బస్సు, రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సబ్సిడీ సిపిఎం స్వాగతీస్తుంది అని అన్నారు కానీ ప్రభుత్వం అమలు నిబంధనలు పేరుతో అర్హులు సంఖ్య కుదింపు చేసుంది అన్నారు కాంగ్రెస్ వాగ్దానం ప్రకారం తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు రెండు వందల యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని రెండు వందల యూనిట్లు వినియోగం దాటితే రెండు వందల పైన ఎన్ని యూనిట్లు ఉంటే అంతవరకు మాత్రమే బిల్లు వసూలు చేయాలి అని డిమాండ్ చేశారు అలాకాకుండా రెండు వందల యూనిట్లు కంటే అదనంగా ఒక యూనిట్ ఉన్న మొత్తం యూనిట్లు బిల్లు చెల్లించాలనే నిబంధన సరికాదని అన్నారు, గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ కంపెనీలు కు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి వినియోగదారులకు 500 రూపాయలు కు గ్యాస్ సిలిండర్ల అందించాలని కోరారు గత ప్రభుత్వం పది సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులు జారీ చేయలేదని నూతన ప్రభుత్వం ప్రభుత్వ పథకాల నిబంధనలు ప్రకారం తెల్ల రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలకు మాత్రమే అర్హులు గా ప్రకటించింది అని తెలంగాణ రాష్ట్రం లో లక్షల కుటుంబాలు తెల్ల రేషన్ కార్డులు జారీ కోసం ఎదురు చూస్తున్నారు అని తెల్ల రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టాలి అని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు,మాజీ ఎంపిపి బొంతు సమత, సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, వడ్లమూడి మధు, కోటా ప్రేమ్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమలో రగడ...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

మండలకేంద్రంలోని నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల.కమల్ రాజు ప్రారంభించారు.జాతీయ ఎమ్యూనిజేషన్ దినోత్సవాన్ని పురస్కరించి ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కమల్ రాజు హాజరై చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు సమత్సరాల లోపు పిల్లలకు వేయటం వల్ల వారి జీవితం ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దాలని కోరారు.3360 మంది 5 సం లోపుపిల్లలకు గాను3206 మంది పిల్లకు వేయగా 95.6శాతం మందికి పూర్తి చేశారు.3,4,5 తేదీలో పూర్తి చేయాలని అన్నారు. పలుగ్రామలతో పాటు పెద్దగోపతి పి హెచ్ సి పరిధిలో చిన్నపిల్లలకు చుక్కలు వేశారు...-ప్రోటో కాల్ పాటించలేదని రగడ..ప్రభుత్వ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను పిలవకుండ అవమానించారని ఎంపిటిసిలు ఇద్దరున్న కానీ ఎవ్వరికీ సమాచారం ఇవ్వకుండా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించటం పట్ల కొంతచేపు ధర్నానిర్వహించి ఎంపీడీఓ రోజా రాణి,ఇతర అధికారుల పై వాదనపడ్డారు.తహశీల్దార్ తఫజుల్ హుస్సేన్ జోక్యం చేసుకొని మరో సారి జరగ కుండా చూస్తామని హామీచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు.మధు,డాక్టర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఐహెచ్ఆర్ సి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా పద్మ



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

మార్చి 3 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్ర ఐహెచ్ఆర్ సి మహిళా అధ్యక్షురాలుగా ఉల్లంగి పద్మాను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి ఎల్.రాజు ఆదివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పద్మ తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా తమకందించిన బాధ్యత ద్వారా సేవలంది స్తానని పద్మ చెప్పారు. ముఖ్యంగా ఈ వర్గాలలోని మహిళలకు వారి యొక్క హక్కుల కోసం వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం వెన్నంటే ఉండి ముందుకు సాగుతానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సెల్ పక్షాన అధ్యక్షురాలుగా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు వి.ఎల్ రాజుకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. ఈ పదవితో తమ బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో ఐహెచ్ఆర్ సి అభివృద్ధి కోసం సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆమె చెప్పారు. అవకాశం ఇచ్చినటువంటి జాతీయ రాష్ట్ర అధ్యక్షులకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. రానున్నటువంటి కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో మండలాల్లో నియోజకవర్గాల్లో కమిటీలు వేసి ఐహెచ్ఆర్ సి బలోపేతానికి మహిళల అభివృద్ధికి మహిళల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తానని పద్మ వెల్లడించారు.

# అరుదైన వ్యాధులపై అవగాహన





**ఖమ్మం, మార్చి, 2: సూర్య మేజర్ న్యూస్**

అరుదైన వ్యాధులపై అవగాహన కలిగివుండాలని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డీసీజేస్ అధ్యక్షులు, సిఇఓ ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు. నేడు (ఆదివారం) స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ (ఐఎంఏ) లో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు ఉ. 9.30 గంటల నుండి మ. 1.30 గంటల వరకు జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి సదస్సును రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైద్యాధికారులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సదస్సులో పాల్గొని, నిపుణులతో అరుదైన వ్యాధులపై ఆలోచనలు పంచుకోవడానికి, వనరులు, సహాయక సేవల గురించి తెలుసుకోవడానికి మంచి అవకాశం లభిస్తుందని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ప్రొ. ముత్యాల రామయ్య అన్నారు.

# మండలాల్లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కామేపల్లి నందు జరిగిన పల్స్ పోలియో ప్రోగ్రాం లో ఐదు సంవత్సరాలలో పు పిల్లలందరూ 3757 మందిపోలియో చుక్కలు వేయించు కున్నట్లు మండల విద్యాధికారిని నెల్లూరు చందన తెలిపారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**- పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన ఎంపీపీ బీరవల్లి రఘు...**



కల్లూరు, మార్చి 3 (సూర్య న్యూస్): మండల పరిధిలోని కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి ల ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు వైద్యులు నవ్య కాంత్, తబ సుంలు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు జరిగిన ఈ కార్యక్రమమును కల్లూరు ఎంపీపీ బీరవల్లి.రఘు ప్రారంభించారు. 0నుండి5 సంవత్సరాల పిల్లలు 3410 మంది పిల్లలు కాగా, 3341 మంది పిల్లలకు చుక్కలు వేసి 98 శాతం పూర్తయినట్లు వైద్యులు తెలిపారు మిగిలిన వారికి సోమ, మంగళవారాల్లో ఇంటింటి సర్వేల్లో భాగంగా సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని వారి పేర్కొన్నారు. సంచార జాతులైన మహారాష్ట్ర,ఒరిస్సా రాష్ట్ర కూలీలకు రెండు బృందాలు వారి ఆవాస ప్రాంతాలకు వెళ్లి చుక్కలు వేసినట్లు వైద్యులు పేర్కొన్నారు. 51 కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలు 19 మంది ,అంగన్వాడీ టీచర్లు 105 మంది, ఆశ కార్యకర్తలు 75 మంది ,ఉపకేంద్ర వైద్యులు శ్రీవిద్య, శ్రీ జన్య, సాకేత్, పర్యవేక్షకులు రామారావు, శ్రీకర ఆసుపత్రి సిబ్బంది పలువురు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## గురుకుల టీచర్ ఉద్యోగం సాధించిన షేక్. గౌషియా

**-అభినందించిన ముస్లిం మత పెద్దలు**



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- గురుకుల టీచర్ గా ఉద్యోగం సాధించిన తల్లాడకు చెందిన షేక్ గౌషియాకు ముస్లిం మత పెద్దలు అభినందనలు తెలిపారు. చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఆమెను పలువురు అభినందించారు. ప్రైవేటు టీచర్ గా విధులు నిర్వహిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించటం గర్వకారణం అన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు విజయాలు సాధించాలని ముస్లిం మత పెద్దలు సూచిస్తున్నారు. చదువు ద్వారానే సమాజంలో పేరు ప్రత్యేకతలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతున్నారు.

## నేడుమండలంలో కోరం పర్యటన

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి చేతుల మీదుగా ఊట్కూర్ లో ఉదయం తొమ్మిది గంటలకు మిషన్ భగీరథ నూతన పైపులైన్ ద్వారా నీటి విడుదల కార్యక్రమము కలదు కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మండల కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## అవినీతితో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు..

**-తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలు చేసే సత్తా చాటుతాం ..**

**-అభివృద్ధి పనులు ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే.. రాందాస్ నాయక్**





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి మార్చి 3)తెలంగాణ వాదంను అడ్డం పెట్టుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిని అరికట్టి ఆరు గ్యారంటీల అమలుకు నడుంబిగించదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో వైరా ఎమ్మెల్యే ఆదివారం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబం కాళేశ్వరం పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారన్నారు. మేడిగడ్డ వద్ద డ్యామ్ కుంగి ప్రమాదపరిస్థితులు ఉంటే దానికి ఏమి కాలేదు అంటూనే మరమ్మత్తులు వెంటనే చేయాలని కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు నడుం బిగించదన్నారు. ప్రజలలో కాంగ్రెస్ పలుకుబడి పెరగటం చూసి కేటీఆర్ వెర్రెత్తి పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలలు నాల్గుంటిని అమలు చేసి సత్తా చాటామన్నారు. మరో రెండు వారం రోజుల్లో అమలు చేస్తామన్నారు. చీమలపాడులో గ్యాస్ సిలిండర్ ప్రమాద బాధితులను పరామర్శించారు. తమను పట్టించుకోవటం లేదని,మెడికల్ బిల్లులు చెల్లించలేదని కృతి కాలు ఇవ్వటం లేదని తేజావత్ భాస్కర్ అనే బాధితుడు అవేదన వ్యక్తం చేశారు.పింఛన్ కూడా రావటం లేదని ఇదేనా న్యాయం అంటూ ఎమ్మెల్యే ఎదుట రోధించారు.

**సీసీ రోడ్డు పనులు ప్రారంభం..**

సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు, మాణిక్యారం,చీమలపాడు, తవిసిబోడు, గేటురేలకాయలపల్లి, బస్వాపురం గ్రామాల్లో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో చేపట్టనున్నా సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రారంభించారు.గృహజ్యోతి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకంతో మండలంలో 9 వేల మందికి లబ్ధిచేరుకుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల,జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,డైరక్టర్ బానోత్ హీరాలాల్,ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్,బానోత్ రమేష్,మాజీ ఎంపీపీబానోత్ దేవ్లానాయక్,పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్, నాయకులు బానోత్ రాంమ్మూర్తి,వాంకుడోత్ గోపాల్,గుగులోత్ భీముడు, బోడా సెట్‌రాం,బానోత్ రూప్లా, కడియాల సుధాకర్,కుర్సం సత్యనారాయణ,చాగంటి చిన్నా, తోటకూరి శోభారాణి పాల్గొన్నారు.

---

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే దేన్నయినా సాధించవచ్చు

**-ప్రభుత్వ వసతి గృహాల్లో సకల సౌకర్యాలు**

**-షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ**

**-ఎస్సీ బాలుర హాస్టల్ (బి) ఘనంగా వార్షికోత్సవం**





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం (బి) "హాస్టల్ వార్షికోత్సవం" ఈరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడు చదివితే దేన్నైనా సాధించవచ్చని అన్నారు.విద్యార్థుల ఆటపాటల మధ్య హాస్టల్ వార్షికోత్సవం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని ,(బి) హాస్టల్లో ప్రతి సంవత్సరం వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారని,అదేవిధంగా జిల్లాలోని ప్రతి హాస్టల్లో కూడా హాస్టల్ దే జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మూలంగా విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందని,ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం కొరకు వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు కష్టపడుతున్నారని, అదేవిధంగా వసతిగృహాలలో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరుస్తున్నామని, మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం (బి) హాస్టల్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం ఎ ఎస్ డబ్ల్యూ ఓ, ఏ.శ్రీలత, ఎస్ సి బాలుర హాస్టల్ (బి) వసతి గృహ సంక్షేమ అధికారి, కోటపాటి రుక్మారావు, వసతిగృహ సంక్షేమ అధికారులు యన్.నాగేశ్వరరావు, కె.తిరుపతి రావు, ఎన్.విజయ, ఎం.విజయలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థల విధ్వంసం ప్రజా వ్యతిరేక విధానాలపై మాస్లైన్ పోరాటం




### –సంక్లిష్ట స్థితిలో భారతదేశం మాస్లైన్ బహిరంగ సభలో ప్రదీప్ సింగ్, పోటు రంగారావు, సుభాష్ దేవ్

### –ఖమ్మంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ



**ఖమ్మం(సూర్య బ్యూరో):**

మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థలు విధ్వంసానికి గురయ్యాయని ఆయన పాలన నియంతలను తలపిస్తున్నదని సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ నేతలు పేర్కొన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, ప్రజాస్వామికంగా వ్యవస్థలను ఇబ్బంది పెడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్లు ఇష్టానుసారంగా –వ్యవహరిస్తున్నాయని వారు ఆరోపించారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, పిసిసి, సిపిఐ (ఎంఎల్) ఆర్బి పార్టీలు రాజకీయ సైద్ధాంతిక చర్చల తర్వాత సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ పార్టీ పేరుతో ఒకే వేదిక మీదకు వచ్చాయి. ఈ సందర్భంగా ఖమ్మంలో ఆదివారం భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహించారు. రవన్న.. "సంతోష్ రాణా మైదానం (పెవిలియన్ మైదానం) లో కెచ్చల రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ నేత ప్రదీప్ సింగ్ ఠాగూర్ –మాట్లాడుతూ ఐక్యతకు ముందు గతంలో జరిగిన ఓ పెద్ద తప్పిదాన్ని విప్లవ పార్టీలు గుర్తించాయని ఆ తప్పిదాన్ని సరి చేసేందుకు భవిష్యత్తులో బలమైన –విప్లవోద్యమ నిర్మాణం కోసం మాస్లైన్ అవతరించాయని ఇక ముందు రాజకీయ సైద్ధాంతిక అవగాహనతో ముందుకు పోవడమే గాక పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఖమ్మం నగరంలో విప్లవ పార్టీల ఐక్యత మహాసభ జరగడం సంతోషకరమని ఈ ప్రాంతం అనేక ప్రజా ఉద్యమాలకు వేదికగా నిలిచిందని ఠాగూర్ తెలిపారు. సిపిఐ ఆ తర్వాత సిపిఎం ఏర్పడిందని సీపీఎం నుంచి నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, సంద్ర పుల్లారెడ్డి లాంటి వారు చీలిన తర్వాత రాను రాను విప్లవ పార్టీలు బలహీనపడ్డాయని చీలికే ఈ బలహీనతకు కారణమన్నారు. మొట్టమొదటి సారి విప్లవ పార్టీలు కలిసి అతిపెద్ద కమ్యూనిస్టు పార్టీగా అవతరించాలనే లక్ష్యంతో సభలు నిర్వహిస్తున్నామని ఇది ఒక చారిత్రాత్మకమైన రోజని ఠాగూర్ పేర్కొన్నారు. పెట్టుబడిదారి –సమాజం నుండి సోషలిజం సమాజం వైపు ప్రజలను మళ్లించేందుకు సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ పని చేస్తుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, ప్రజాస్వామికంగా –వ్యవస్థలను ఇబ్బందులు పెడుతున్న ప్రస్తుత పాలకుల తీరుపై అన్ని విప్లవ పార్టీలు ఒక వేదికగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అది కూడా ఆర్ఎస్ఎస్, బిజెపి, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా జరగాలని ఠాగూర్ తెలిపారు. ఐక్యత ఉద్దేశం, లక్ష్యం ఫాసిస్టు వ్యతిరేక పోరాటమేనన్నారు. పాలకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మెజార్టీ, మైనార్టీ ప్రతిపాదికన మతాన్ని వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.




ప్రజలు ఇప్పుడిప్పుడే ఆర్ఎస్ఎస్, బిజెపిలను ప్రశ్నిస్తున్నారని దీనికి మాస్లైన్ పార్టీ మరింత ఉతమిస్తుందన్నారు. నితీష్ కుమార్ రంగు దేశ ప్రజలు గ్రహించారని ఇదే సమయంలో ప్రశ్నించే గొంతులపై –బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగిస్తూ భయపెడుతుందని, జైళ్లకు పంపుతుందని ప్రదీపకుమార్ ఠాగూర్ ఆరోపించారు. బిజెపికి ప్రత్యామ్నాయం అంటూ "ఇండియా వేదిక వస్తుందని కానీ అది రాజకీయ ప్రత్యామ్నాయమే కానీ మరోకటి కాదన్నారు. కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అధికారానికి మాత్రమే కాని బిజెపి –వ్యతిరేక విధానాలకు కాదన్న ఠాగూర్ కమ్యూనిస్టులు అధికారంలో ఉంటే సరళికర విధానాలను అమలు చేస్తున్నారని విపక్షంలో ఉంటే వ్యతిరేకిస్తున్నారన్నారు. –ఈ దేశంలో సంక్లిష్ట స్థితి నెలకొందని ఇటువంటి పరిస్థితులలో సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ మూడు విధానాలతో ముందుకు సాగుతుందన్నారు. ఒకటి విప్లవ పార్టీల ఐక్యత, రెండవది బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలపై పోరాటం, మూడవది ప్రజా హక్కుల రక్షణ తదితర విషయాలపై ప్రజా పోరాటాలని ఠాగూర్ –తెలిపారు. ఈ దేశంలో నక్సలైట్ ఉద్యమాలు ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నాయని ఆయన తెలిపారు. సిపిఐ (ఎంఎల్) మాస్లైన్, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ నరహంతక మోడీ పాలనలో దేశంలో ఒక భయానక పరిస్థితి నెలకొన్నదన్నారు. మోడీ హిట్లర్కు వారసుడని ఆయన ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వం సెక్యులర్ శక్తులపైన మైనార్టీల పై నిర్బంధాన్ని అమలు చేస్తుందని దీనితో ఈ దేశానికి పాడు కాలం దాపురించిందన్నారు. సోషల్ మీడియా ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని రంగారావు ఆరోపించారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడి చేస్తుంటే మోడీ ఇజ్రాయిలు మద్దతిచ్చారని –ఆరోపించిన రంగారావు మణిపూర్లో అమానుష దాడులు జరుగుతుంటే మహిళలను వివస్త్రలను చేస్తుంటే మోడీ కనీసం మణిపూర్ రాష్ట్రంలో



పర్యటించలేదన్నారు. కార్పొరేట్ మీడియా, వాట్సప్ యూనివర్సిటీలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని అయోధ్య రాముడు, మసీదుల కూల్చివేతలే తమకు అధికారాన్ని ఇస్తాయని ఫాసిస్టు శక్తులు భావిస్తున్నాయన్నారు. రామ రాజ్యమంటే హింస కాదని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించడమన్నారు. ఢిల్లీలో మద్దతు ధర కోసం రైతులు పోరాడుతుంటే కనీస భరోసా ఇవ్వలేని ఈ ప్రభుత్వం మైనార్టీలపైకి కొందరిని రెచ్చగొడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రజాస్వామిక తెలంగాణ రూపుదిద్దు కోలేదని కేసిఆర్ పాలన నిజాం పాలనను తలపించిందన్నారు. కబ్జాలు, దాడులకు నిలయంగా మారిందని సచివాలయం ముఖం చూడని ముఖ్యమంత్రిగా కేసిఆర్ పనిచేశారన్నారు. కేసిఆర్ పాపాలే కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చాయని కాంగ్రెస్ పాలన కొత్తేమి కాదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ హామీని కూడా అమలు చేయాలన్నారు. ఈ సభలో సిపిఐ(ఎంఎల్) మాస్ నేతలు–సుభాల్దేవ్, సంజయ్ సింఘ్వి, దినిష్ గోహైన్, కెజి రాంచందర్, కె.రమ, ఆర్, చంద్రశేఖర్, గుమ్మడి నర్సయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు. పూజారి,–జీవన్ కుమార్, రవిబాబు, నెట్కార్, త్రివేది తదితరులు పాల్గొన్నారు.–ంభారీ ప్రదర్శన :– సభకు ముందు ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక పటేల్ మైదానం నుంచి కళాకారులు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది.మంది పెవిలియన్ మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. విచిత్ర వేషాలు, డప్పునృత్యాల మధ్య ప్రదర్శన ఖమ్మం పురవీధులను ఎరుపెక్కించింది. గిరిజన "నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మోడీ వేషధారణ, కార్పొరేట్ శక్తుల విధానాలకు సంబంధించి ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అరుణోదయకళాకారుల ఉద్యమ గీతాలు బహిరంగ సభకు హాజరైన ప్రజలను ఉర్రూతలూగించాయి.

# సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు యేపూరి కృష్ణారావుకు సిపియం ఘన నివాళి





**ఖమ్మం, మార్చి 3, 2024(సూర్య బ్యూరో):**

ఇటీవల మరణించిన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం, రంగాపురంకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ ఏపూరి కృష్ణారావు సంస్మరణ సభ ఈరోజు ఆదివారం ఖమ్మం గొరిల్లా పార్క్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సంస్మరణ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు పాల్గొని ఆయనను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, బండారు రమేష్, ఆర్.ప్రకాష్, పి.రమ్య, తాళ్ళపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శులు రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, కె.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కత్తుల అమరావతి, కె.దేవేంద్ర, వై.శ్రీనివాసరావు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, పగడాల నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ భారవి, ప్రముఖ అడ్వకేట్ కొల్లి సత్యనారాయణ తదితరులు కృష్ణారావుకు నివాళులర్పించారు.

ఇట్లు,
ఆర్. ప్రకాష్
జిల్లా ఆఫీసు కార్యదర్శి
9063779613